నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
21 గురువారం, మార్చి 2024 పేజీలు: 08

# పదవ తరగతి పరీక్షలు ప్రశాంతగా జరగాలి

-పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ ను కట్టుదిట్టంగా అమలు చేయాలి

-కాపీయింగ్ ను పూర్తిగా అరికట్టాలి : జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్



5 లో




## రాజంపేటలో సైకిల్ సవారీ ఎవరికో?

5 లో



●టెన్షన్ తలలు పట్టుకుంటున్న టిడిపి శ్రేణులు

●వ్యూహం బయటపెట్టని అధిష్టానం

●ప్రచారంలో వేగంగా ముందుకు వెళ్తున్న వైసిపి

●టిడిపి విజయం తథ్యమంటున్న తెలుగు తమ్ముళ్లు

●నేడు రేపో అభ్యర్థి ప్రకటన రావచ్చు అంటూ ఊహాగానాలు

అన్నమయ్య జిల్లా పార్లమెంటు కేంద్రమైన రాజంపేటలో రాజకీయ వేడి జోరందుకుంది. రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గానికి వైకాపా అభ్యర్థిగా ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి వైసీపీ అధిష్టానం ప్రకటించడంతో ఆయన ప్రచారంలో దూసుకెళ్తున్నారు. అయితే జిల్లా కేంద్రం అంశంపై గంపెడు ఆశలు పెట్టుకున్న టిడిపి పార్టీలో సైకిల్ సవారి చేసే అభ్యర్థి ఎవరో తెలియక తెలుగు తమ్ముళ్లు తలలు పట్టుకుంటున్నారు.

# ఇసుక యదేచ్ఛగా అక్రమ రవాణా

## పట్టపగలే హల్ చల్

### అటువైపు కన్నెత్తి చూడని అధికార యంత్రాంగం



5 లో



# నారా భువనేశ్వరి కి ఘనస్వాగతం

●బాధిత కుటుంబాలకు అండగా టిడిపి

●బాధిత కుటుంబాన్ని పరామర్శించిన భువనేశ్వరి

●స్వాగతం పలికిన చమర్తి, నల్లారి, మండిపల్లి

రాయచోటి, మేజర్‌న్యూస్: మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి కి రాయచోటి లో టిడిపి నాయకులు శ్రేణులు ఘన స్వాగతం పలికారు.ఇటీవల టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ అయిన క్రమంలో బాబు గారి అరెస్టు తట్టుకోలేక గుండెపోటుకు గురై మరణించిన రాజంపేట నియోజకవర్గం, వీరబల్లి మండలం గుర్రప్పగారి పల్లె పంచాయతీకి చెందిన రవీంద్ర రాజు చిత్రపటానికి పూలమాల వేసి ఘనం గా నివాళులు అర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచారు. అంతకుముందు నారా భువనేశ్వరి కి చిత్తూరు రింగ్ రోడ్డు వద్ద అన్నమయ్య జిల్లా టిడిపి పార్లమెంట్అధ్యక్షుడు జగన్మోహన్



మిగతా 2 లో

## ఈవీఎంల గోడౌన్ల పరిశీలన



కడప మేజర్‌న్యూస్: ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా స్థానిక కలెక్టరేట్ కార్యాలయ పరిధిలో ఉన్న ఈవీఎం గోడౌన్లను జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు... నగర్ కమీషనర్ ప్రవీణ్ చంద్ తో కలిసి గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించారు. ఈ సందర్భంగా భద్రతా చర్యలను ఆరా తీసిన ఆయన.. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్లను తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు బి.హరి ప్రసాద్ (తెదేపా), కానుగ దానం (బీఎస్పీ), జి. లక్ష్మణ్ రావు (బిజెపి), ప్రసాద్ గౌడ్ (కాంగ్రెస్), ఎం. మల్లికార్జున (వైఎస్ఆర్ సిపి), డా.బి శ్రీనివాసులు (ఆప్) జి.చంద్రశేఖర్ (సీపీఐఎం) తదితరులతో పాటు.. ఎన్నికల నోడల్ అధికారులు, సంబందిత అధికారులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# నారా భువనేశ్వరి కి ఘనస్వాగతం

రాజు,రాయచోటి టిడిపి అభ్యర్థి రాంప్రసాద్ రెడ్డీ,పీలేరుటిడిపి అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తున చేరుకొని ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి టిడిపి కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని, ప్రతి కార్యకర్తకు ఏ కష్టం వచ్చినా ఏ సమయంలోనైనా పార్టీ నాయకుల అందుబాటులో ఉంటారని, రాబోయే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం ఉంటుందని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు, పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసులు రెడ్డి,తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,పీలేరు ఉమ్మడి అభ్యర్తి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి,రాయచోటి ఉమ్మడి అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అధైర్య పడవద్దు, అన్నివేళలా అండగా మీకు మేమున్నా

## - నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా ఎగువగొట్టివీడు లో పర్యటించిన నారా భువనేశ్వరి

గాలివీడు, (మేజర్ న్యూస్): అన్యాయాన్ని ఎదుర్కొని నిజాన్ని గెలిపించుకోవాలని నారా చంద్రబాబు నాయుడి సతీమణి నారా భువనేశ్వరి పిలుపునిచ్చారు. నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా గాలివీడు మండలం ఎగవ గొట్టివీడు గ్రామం నాగన్న గుట్ట పాలెం కు చెందిన మాజీ ఎంపీటీసీ, సర్పంచ్ ప్రభాకర్ నాయుడు కుటుంబాన్ని టీడీపి ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, రాయచోటి నియోజక వర్గ టీడీపి అసెంబ్లీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, రాజంపేట పార్లమెంట్ టీడీపి అభ్యర్థి సుగవాసి బాల సుబ్రమణ్యం లతో కలిసి పరామర్శించారు. ముందుగా వారికి గాలివీడు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తున చేరుకొని ఘన స్వాగతం పలికారు. అక్కడ నుంచి చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు మనో వేదనతో ప్రభాకర్ నాయుడు సతీమణి రెడ్డమ్మ మరణించడం జరిగింది. భుధవారం వారి కుటుంబాన్ని పరామర్శించి తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా మీ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా కల్పించారు. రెడ్డెమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనపై నారా భువనేశ్వరి విరుచుకుపడ్డారు. గత ఐదేళ్ల పాలనలో తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలతో పాటు ప్రజలు అనేక రకాల సమస్యలను ఎదుర్కోవాల్సి వచ్చిందన్నారు. కక్ష సాధింపు చర్యలతోనే అనేక మందిని అక్రమ అరెస్టులకు గురిచేసి మానసిక క్షోభకు గురి చేశారన్నారు. రానున్న రెండు నెలల్లో ప్రతి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరూ ధైర్యంగా నిలబడి నిర్భయంగా ఓటు వేసి వేయించి తెలుగుదేశం పార్టీ అధినేత



చంద్రబాబు నాయుడు సీఎం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నేను కూడా రాయలసీమ పౌరుషం కలిగిన బిడ్డనని ఎటువంటి భయాలకు భయపడే ప్రసక్తే లేదని వైసీపీ అరాచకాలను ప్రజలలోకి తీసుకువెళ్లి తెలుగుదేశం పార్టీని గెలిపించేందుకు మీ అందరి కృషితో ముందుకు వెళతానని వారు స్పష్టం చేశారు. చంద్రబాబు నాయుడు గారు ప్రజలకు మేలు చేసే వ్యక్తి గాని కీడు చేసే వ్యక్తి కాదు అని, జగన్మోహన్ రెడ్డి కక్ష సాధింపుతోనే అక్రమ అరెస్టులు చేసినప్పటికీ తప్పు చేసినట్లు నిరూపించలేకపోయారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ టీడీపి నాయకులు,గాలివీడు మండల టీడీపి శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అభివృద్ధి చేశా ఆదరించండి

## జగన్ పాలనలో ఇంటింటికీ సంక్షేమ లబ్ది

## ఎస్ సోమవరం గ్రామంలో శ్రీకాంత్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి ఇంటింటి ప్రచారం

సంబేపల్లి, మేజర్న్యూస్: : జగన్ పాలనలో ఇంటింటికీ సంక్షేమ పథకాలతో ఎంతో అభివృద్ధి చేశామని ఫ్యాన్ గుర్తుకు ఓటు గెలిపించాలని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు.బుధవారం సంబేపల్లె మండలం ఎస్ సోమ వరం గ్రామంలోని అగ్రహారంలో నల్లగంగమ్మ ఆలయం వద్ద కార్యకర్తలు నాయకులు ప్రజలతో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటింటా ప్రచారం ప్రారంభిం చారు . గ్రామంలోని అగ్రహారం, హరిజనవాడ, దేవలంపేట , బావుల కాడపల్లె లలో నిర్వహించారు ప్రచారంలో భాగంగా ఇంటింటికి వెళ్లి జగన్ ప్రభుత్వంలో జరిగిన సంక్షేమం, అభివృద్ధిని వివరిస్తూ, గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ ఓటును అభ్యర్థించారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంఎల్ఏ అభ్యర్థిగా తనకు, ఎంపి అభ్యర్థిగా మిథున్ రెడ్డి కి మరోమారు అవకాశం కల్పించాలని శ్రీకాంత్ రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. దివంగత ముఖ్యమంత్రి వై ఎస్ ఆర్ హయాంలో జరిగిన అభివృద్ధి కంటే మరింత ఆబివృద్ధిని వారి తనయుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేసి చూపిం చారని, మరోసారి జగన్ ను సీఎం చేసుకుంటే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందు తుందన్నారు. సీఎం జగన్ ప్రవేశపెట్టిననవరత్న పథకాలుతో ప్రతి ఇంటికీ లబ్ది చేకూరిందన్నారు.డ్వాక్రా రుణాలను పూర్తిగా మాఫీచేసి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారన్నారు.దళితుల సంక్షేమం ,అభివృద్ధికి జగనన్న కృషి చేశారన్నారు వైఎస్ రాజశేఖర్ రెడ్డి మైనారిటీలుకు 4 శాతం రిజర్వేషన్లు కల్పించారని, నేడు సీఎం జగన్ మైనారిటీల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని, ఉర్దూను రెండో అధికార భాషగా గుర్తించారన్నారు.ఈ



కార్యక్రమంలో టి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి ,మాజీ జెడ్పిటిసి గొర్ల ఉపేంద్ర రెడ్డి, సర్పంచులు చిదంబ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డి డిసిసిబి డైరెక్టర్ స్టేట్ వెంకట్రామిరెడ్డి, వైస్ ఎంపీపీ పొత్తూరి రవీంద్రనాయుడు ,గొల్ల రమేష్ రెడ్డి, పాల వెంకటరమణ, నాయుడు , అమీర్ భాష, కలకడ పెద్దయ్య, ముగ్గారి వెంకటయ్య, వెంకటేసు,నరసింహులు, తిరుపతి ప్రసాద్, యువజన నాయకుడు కోట ఆంజనేయులు నాయుడు, రహుల్లా బాష,సయ్యద్ సాబ్, గుది ఆంజనేయులు నాయుడు,నర్రా రెడ్డి శేఖర్ నాయుడు,గుది సిద్దయ్య నాయుడు, సర్పంచులు అంచల రామచంద్ర, మోహన్,వెంకట రమణ నాయక్, బిసి సెల్ నియోజకవర్గ కన్వీనర్ నాగరాజు యాదవ్,అమర నాథ రెడ్డి, వసంతు శ్రీనివాసులురెడ్డి,ఎంపిటిసి లు శ్రీధర్ రెడ్డి,బిసి సెల్ విజయభాస్కర్, నాయకులు లయన్ అశోక్ రెడ్డి, భాను, మధు, ఆర్ ఎం పి రామ్ మోహన్,వాయల్పాటి ఆనంద్ కుమార్ రెడ్డి,శంకరయ్య నాయుడు, మహేశ్వర, తిరుపాల్ నాయక్, కిషోర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పుట్టా సమక్షంలో వైసీపీ నుండి టీడీపీ లో భారీ చేరిక



మైదుకూరు మేజర్ న్యూస్: మైదుకూరు మునిసిపాలిటి 2 వ వార్డు శెట్టివారిపల్లే గ్రామానికి చెందిన వైకాపా రెండవ వార్డ్ కౌన్సిలర్ పోట్లదుర్తి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ కొప్పర్తి మధుసూదన్ రెడ్డి, పొలిమేర శివ శంకర్ రెడ్డి, పొలిమేర రాజగోపాల్ రెడ్డి, రవీంద్రారెడ్డి, తదితర వారి అనుచర వర్గం భారీగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి తెలుగుదేశం పార్టీలో మైదుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరడమైనది.పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తానని నాకోసం కష్టపడిన వారికి నేను ఎప్పుడు అండగా ఉంటానని ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జ్ మల్లోత్ర, పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, ద్వార్శల గురువి రెడ్డి, బిఎల్ శ్రీనివాసులు,బిపి సుధ, బిఎన్ శ్రీనివాసులు, ప్రొద్దుటూరు మున్నయ్య, కొండారెడ్డి, నరసింహులు,కటారి వీరన్న, శివ మోహన్ రెడ్డి, జనసెన కృష్ణమూర్తి,రామచంద్ర నాయుడు తదితర తెదేపా నేతలు,కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# కడప ఎంపీ టిడిపి టికెట్ ముస్లింలకు ప్రకటించాలి



వేంపల్లె మేజర్ న్యూస్:కడప పార్లమెంటు తెలుగు దేశం పార్టీ అభ్యర్థి ముస్లింలకు కేటాయించాలని టిడిపి యువ నాయకులు పోతిరెడ్డి శివ, మడక శ్రీనివాసులు, జబివుల్లా డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ ముస్లిం మైనార్టీ సీనియర్ నేతగా .. గత ఎన్టీఆర్ హయాం నుంచి టిడిపి లోనే కొనసాగుతున్న ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ కు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఎన్నో సేవలు ఇటూ సమాజానికి, అటూ టిడిపికీ అందిస్తున్నట్లు చెప్పారు. అలాగే పేద విద్యార్థులకు అండగా, రంజాన్ మాసంలో పేదలకు బట్టలు పంపిణీ, నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందిస్తున్న వ్యక్తి మహమ్మద్ షబ్బీర్ అని కొనియాడారు. అటువంటి నేతకు టిడిపి నుంచి కడప పార్లమెంటు స్థానానికి టికెట్ ఇస్తే మంచి గుర్తింపు ఉంటుందని వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# హెల్త్ న్యూట్రిషన్ పై అవగాహన ర్యాలీ



వేంపల్లె మేజర్ న్యూస్: ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ, ఒంగోలు ట్రిపుల్ ఐటిల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు హెల్త్ న్యూట్రిషన్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. బుధవారం మండలంలోని కుమ్మరాంపల్లి గ్రామంలోని ప్రజలకు ఆరోగ్య రక్షణ, ఆహారం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఆరోగ్యమే మహాభాగ్యం, ఫాస్ట్ ఫుడ్ వీడండి – తాజా పండ్లు తినండి, పరిశుభ్రమైన నీరు – ఆరోగ్యానికి మేలు నినాదాలతో విధ్యార్థులు ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు తిరుపతి రెడ్డి, ఇందుమతి తదితరులు పాల్గొన్నారు.

# దంపతులు ఆత్మహత్యాయత్నం



**బి.కొత్తకోట, మేజర్‌న్యూస్:** బి కొత్తకోట మండల కేంద్రం లోని రంగసముద్రం రోడ్డులో కాపురం ఉంటున్న దంపతులు బాలాజీ (35) అశ్విని(27)కు పెళ్లి జరిగి 9 సంవత్స రాలు అయినప్పటికీ సంతానం కలగ పోవటంతో ఇద్దరూ బుధవారం మధ్యాహ్నం గొడవ పడ్డారు. మన స్థాపం చెందిన అశ్విని ఇంట్లో వున్న పురుగు మందు తాగడంతో గమ నించిన భర్త బాలాజీ ఆ వెంటనే ఆమె దగ్గర ఉన్న పురుగు మందు డబ్బా తీసుకొని తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డారు. కుటుంబీకులు గమనించి బాధితులను మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించగా డాక్టర్లు వైద్యం అందించడంతో ప్రాణాపాయం తప్పి చికిత్స పొందుతున్నారు..

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన నారా భువనేశ్వరి



వీరబల్లి మేజర్ న్యూస్: వీరబల్లి మండలం ఇటీవల టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ అయిన క్రమంలో బాబు అరెస్టు తట్టుకోలేక గుండెపోటుకు గురై మరణించిన రాజంపేట నియోజకవర్గం, వీరబల్లి మండలం గుర్రప్ప పల్లె పంచాయతీకి చెందిన %వీ%.రవీంద్ర రాజు చిత్రపటానికి పూలమాల వేసి ఘనం గానివాళులు అర్పించిన శ్రీమతి నారా భువనేశ్వరి అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసులు రెడ్డి,తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,పీలేరు అసెంబ్లీ అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, రాజంపేట టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు. రాయచోటి టిడిపి అసెంబ్లీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పీలేరులోనారా భువనేశ్వరికి ఘన స్వాగతం పలికిన నల్లారి



పీలేరు మేజర్ న్యూస్: మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరికి పీలేరు టిడిపి అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో పుష్పగుచ్ఛంతో ఘన స్వాగతం పలికారు. విషయం తెలుసుకున్న కార్యకర్తలు అభిమానులు వందల సంఖ్యలో హాజర య్యారు మదనపల్లి మార్గము నుండి తిరుపతికి పోతూ పీలేరులో పార్టీ కార్యాలయంలో కొంతసేపు ఆగారు ఈ సందర్భంగా భువనేశ్వరి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ తమ కుటుంబ సభ్యులు కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. త్వరలో తమ ప్రభుత్వం వస్తుందని ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తామని ఎన్నికల సమయంలో ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో పనిచేయాలని ఓటర్లను ఉదయం బూతు వద్దకు వచ్చేలా చూడాలి అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ మల్లాల్ రెడ్డి భాష, వసంతల రాజా, పురం రామ్మూర్తి, కోటపల్లి బాబు రెడ్డి, స్పోర్ట్స్ మల్లి, షౌకత్, పోలిశెట్టి సురేంద్ర, లడ్డు జాఫర్, అబిద్, లక్ష్మీకర్, మిట్ట మీద శివ, రమాదేవి మరియు టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

-నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి వైసీపీ అభ్యర్థి ప్రచారంలో దూసుకుపోతున్నారు బుధవారం

-పల్లె ప్రాంతాల్లో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ముమ్మర ప్రచారం ..

-రాబోయే ఎన్నికల్లో వైసీపీని గెలిపించాలి

-ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



జమ్మలమడుగు మేజర్‌న్యూస్: నియోజకవర్గ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి నియోజకవర్గం లోని ఆరు మండలాల్లో ప్రతిరోజు రెండు మూడు చోట్ల వైసిపి నాయకులు కార్యకర్తలు కలిసి ముమ్మరంగా ఎన్నికల ప్రచారం చేస్తున్నారు జమ్మలమడుగు మండలం వేమగుంట పల్లి, కొత్త రోడ్ గ్రామాలల్లో ఎన్నికల ప్రచారంలో తిరుగుతూ ప్రతి ఒక్కరిని ఆత్మీయంగా పలకరిస్తూ జనంతో మమేకమై ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్ రెడ్డి జగనన్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా జగనన్న ప్రభుత్వం చేసిన అభివృద్ధిని తెలియచేస్తూ ఎమ్మెల్యే అభ్యర్థిగా రెండవసారి జగనన్న అవకాశంకల్పించారని మీకు మరింత సేవ చేయడానికి ముందుకు వచ్చానని ప్రతి ఒక్కరు నాకు మరియు ఎంపీ అభ్యర్థి అయిన అవినాష్ రెడ్డి అన్నకు ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి మరొకసారి జగనన్న ను ముఖ్యమంత్రిగా గెలిపించు కోవలసిన భాద్యత మన అందరిదీ అని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# వేడుకగా వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట,కళ్యాణం

## - గాలివీడు పెద్దూరు బ్రహ్మణవీధి ఆలయాల్లో వెలిగిన అధ్యాత్మిక శోభ



గాలివీడు మార్చి20(మేజర్‌న్యూస్): కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం గాలివీడు గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.భుధవారం మండల కేంద్రంలోని పెద్దూరు బ్రాహ్మణ వీధి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహ జీవధ్వజ శిఖర ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా జరిగింది.స్వామి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామి వారికి మంగళ స్నానాలు, అభిషేకాలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవాన్ని పండితుల వేద మంత్రోచ్ఛారణల మధ్య కన్నుల పండువగా నిర్వహించారు.మండలములోని అన్ని గ్రామాల ప్రజలు ,భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.అర్చక స్వాములు, భక్తులను ఆశీర్వదించి తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు భక్తులకు అన్నదానం కార్య క్రమాన్ని నిర్వహించారు. కల్యాణోత్సవం అనంతరం స్వామీ వారి ఉస్తవ విగ్రహాలను శోభాయాత్ర ఊరే గింపును కోలాటాలు, భగవంతుని వేష ధారణలు భక్తి పాటలుతో గాలివీడు పట్టణ పుర వీధులలో అత్యంత వైభ వంగా ఆలయం ఉస్తవ కమిటి సభ్యులు, గ్రామస్థులు అధ్వర్యంలో శోభా యాత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను వేగవంతం చేయాలి:- టిటిడి ఈవో ధర్మారెడ్డి



ఒంటిమిట్ట మేజర్‌న్యూస్: ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలు సమీపిస్తున్న తరుణంలో ఏర్పాట్లన్నీ అనుకున్న ప్రకారం వేగవంతంగా పూర్తి చేయాలని బుధవారం తిరుపతిలోని పరిపాలన భవనంలో నిర్వహించిన సమావేశంలో టీటీడీ ఈవో ధర్మారెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ ఏప్రిల్ 16వ తేదీ అంకురార్పణ 17 తేదీ శ్రీరామనవమి 22 తేదీ రాత్రి సీతారామ కళ్యాణం 23వ తేదీ రథోత్సవం ప్రధాన కార్యక్రమాలన్నారు. ఈరోజుల్లో భక్తులు వేలాది సంఖ్యలో తరలి వస్తారని వారికి అన్ని వసతులు కల్పించాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. కావున బ్రహ్మోత్సవాల పనులన్నీ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. బ్రహ్మోత్సవాలకు వచ్చిన భక్తులకు అన్న ప్రసాదము, వేసవి కాలం కావడం చేత మజ్జిగ ,మంచి నీరు చక్కగా ఏర్పాటు చేయాలన్నారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయం చేసుకొని పనులు పూర్తి చేసి భక్తుల ఆదరణ పొందాలన్నారు. ఎక్కడ కూడా రాజీ ఉండకూడదన్నారు. అత్యంత ప్రధానంగా 22వ తేదీ రాత్రి టిటిడి ఆధ్వర్యంలో నిర్వహించే సీతారామ కళ్యాణానికి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. కావున కార్యాచరణ చేసి ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఎండాకాలం కావడం చేత భక్తులు నడిచే ప్రదేశాల్లో ఉపశమనం కలిగేందుకు కూల్ పెయింట్ వేయాలన్నారు. అవసరమైన చోట చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఊరేగింపు వాహనాలు, రథము పటిష్టత గమనించి సర్దుబాటు చేసుకోవాలన్నారు. ఫిట్నెస్ సర్టిఫికెట్ తీసుకోవాలన్నారు. సీతారామ కళ్యాణోత్సవం రోజు కళ్యాణాన్ని తిలకించేందుకు వచ్చిన భక్తులకు సక్రమంగా క్యూలైన్ ప్రకారం అందరికీ అన్న ప్రసాదము, మజ్జిగ ,మంచినీరు స్వామివారి అక్షింతలు ముత్యాలు అందే విధంగా చూడాల్సిన బాధ్యత తమదేనన్నారు. స్వామివారి అక్షింతల, ముత్యాల, అన్న ప్రసాదాల పంపిణీకి సుమారు 2000 మంది దాకా సేవకులు అవసరం ఉంటుందన్నారు. కావున ఆ విధంగా పబ్లిసిటీ చేయాలన్నారు. అంతేకాకుండా బ్రహ్మోత్సవాల పబ్లిసిటీ జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో చక్కగా చేయాలన్నారు, అత్యవసర పరిస్థితుల్లో భక్తులకు అవసరమైనప్పుడు అంబులెన్స్ వాహనాలు ఏర్పాటు చేయాలని స్పందించేందుకు వీలుగా సిద్ధం చేసుకోవాలని, ఉచిత ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు. తగినన్ని విధంగా ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను సిద్ధం చేయాలన్నారు. కళ్యాణం రోజు భక్తుల రవాణా రాకపోకలకు ఆర్టీసీ వారితో సంప్రదింపులు జరపాలన్నారు. ఏది ఏమైనప్పటికీ టిటిడి అధికారులు జిల్లా శాఖ అధికారులతో సంప్రదింపులు జరిపి సమన్వయం చేసుకుంటూ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని స్వామి వారి దివ్య చరిత్ర నలుగు దిశల వ్యాపింపజేయాలని ఈ సందర్భంగా ఆయన సమావేశంలో ప్రసంగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, సి వి ఎస్ ఓ నరసింహ కిషోర్, సీఈఓ షణ్ముఖ కుమార్, నాగేశ్వరరావు, జగదీశ్వర్ రెడ్డి, సత్యనారాయణ ,వెంకటేశ్వర్లు, గుణ భూషణ్ రెడ్డి, నటేష్ బాబు, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

# 200మంది తెలుగుదేశంపార్టీలో చేరిక



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి సమక్షంలో 22వార్డు మున్సిపల్ కౌన్సిలర్ వైయస్ మహమ్మద్ గౌస్ ఆధ్వర్యంలో పార్టీలో చేరిన 200 మంది మైనార్టీలు తెలుగుదేశంపార్టీ కండువకప్పి పార్టీలోకి ఆహ్వానించిన టి డి పి ఎమ్మెల్యే అభ్యర్థి వరదరాజులరెడ్డి. ఈ కార్యక్రమంలో యువ నాయకులు నంద్యాల కొండారెడ్డి, మాజీ ఎంపిపి నంద్యాల రాఘవరెడ్డి తదితరులు ముస్లిం నాయకులు, యువత పాల్గొన్నారు.

## జనసేన టికెట్ ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

### బ్యాంకు రిటైర్డ్ ఉద్యోగి పిల్లి చంద్రశేఖర్



రైల్వేకోడూరు, మేజర్‌న్యూస్ : తనకు రైల్వే కోడూరు అసెంబ్లీ స్థానం నుంచి జనసేన తరపున టికెట్ ఇస్తే గెలిచి అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని రిటైర్డ్ ఏపీజీబీ బ్యాంకు ఉద్యోగి పిల్లి చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన దరఖాస్తును జనసేన కార్యాలయంలో ఇప్పటికే ఇచ్చామని తెలిపారు. కోడూరు నియోజకవర్గంలోని ఐదు మండలాల లో తనకు బంధు వర్గంతో పాటు స్నేహితులు ఉన్నారని తెలిపారు. 1985 నుంచి దివంగత టిడిపి సీనియర్ నాయకులు కట్టా నారాయణయ్య సహకారంతో టిడిపిలో కొనసాగుతూ వచ్చానన్నారు. టిడిపి టికెట్ కోసం అనేక పర్యాయాలు ఉద్యోగిగా ఉన్న సమయంలో ప్రయత్నించానన్నారు. ఎస్సీ నియోజకవర్గమైన కోడూరు టికెట్టు ఎంపిక ఈ రెండు అగ్రవర్ణాల చేతుల్లోకి వెళ్లి పోయాయి అన్నారు. జనసేన టికెట్ కోసం ముమ్మరంగా ప్రయత్నం చేస్తున్నానని అన్నారు. తనకు టికెట్ ఇస్తే గెలుపు సులభ తరంగా ఉండటమే కాకుండా వైసిపికి శాశ్వతంగా రాజకీయ గోడ కట్ట వచ్చునని తెలిపారు. ఈ ఎన్నికల్లో తనకు టికెట్ వస్తే ప్రజల రుణం తీర్చుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డిసిసి బ్యాంకు జనరల్ మేనేజర్ ఉద్యోగి గాలిశెట్టి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూములను పరిశీలించిన కలెక్టర్




జమ్మలమడుగు మేజర్‌న్యూస్ : 131-జమ్మలమడుగు అసెంబ్లీ నియోజక వర్గమునకు సంబంధించిన స్థానిక ముద్దనూరు రోడ్డు లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల యందు ఏర్పాటు చేయుచున్న స్ట్రాంగ్ రూమ్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసెప్షన్ సెంటర్ లను జిల్లా కలెక్టర్ విజయరామరాజు , ఎన్నిసి నోడల్ అధికారి అయిన సూర్య సాయి ప్రవీణ్ చంద్ పరిశీలించి తగు సూచనలు ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమములో ఆర్డిఓ శ్రీనివాస్ , తహసిల్దార్ కరుణాకర్ ,మునిసిపల్ కమీషనర్ ప్రమోద్ కుమార్ ,రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

## ఎన్నికలను సాకుగా చూపి ప్రజా సమస్యలను గాలికి వదిలేసిన ఆర్డీఓ : సిపిఐ



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ : ఎన్నికల ను దృష్టిలో పెట్టుకొని వారి సమస్యల పరిష్కారం కొరకు ఆర్డీవో కార్యానికి ఆర్డిఓని కలవడానికి వస్తున్న టువంటి ప్రజలకు ఆర్టీవో కలవకుండా ప్రజా సమస్యలను గాలికి వదిలేసారని సిపిఐ జమ్మలమడుగు కార్యదర్శి ప్రసాద్ ఆరోపించారు. ఆర్డిఓ కార్యాలయ ఆవరణలో విలేకరులతో మాట్లాడుతూ జమ్మలమడుగు డివిజన్ పరిధిలోని వివిధ మండలాలకు సంబంధించిన ప్రజలు ప్రతినిత్యం జమ్మలమడుగు రెవి న్యూ డివిజనల్ కార్యాలయం అవసరం నిమిత్తం వస్తున్నారు బర్త్ సర్టిఫికెట్లు డెత్ సర్టిఫికెట్లు భూములకు సంబంధించినటువంటి విషయాల పైన ఆర్డీవో ని కలవడానికి వస్తున్న సందర్భంలో ఎన్నికల కోడ్ వచ్చిందని నెపముతో ఆర్డీవో ప్రజల సమస్యల పరిష్కరించకుండా రోజుల తరబడి తమ కార్యాల యం చుట్టూ తిప్పుకుంటున్నారు క్రింది స్థాయి సిబ్బందిని ఆర్డీవోని కలవాలని అడగగా కనీసం అనుమతించకపోవడం ఇది దుర్మార్గమన్నారు. ఎంతో సుదూర ప్రాంతాల నుండి వచ్చే వారికి ఆర్డీవోని కలిసి తమ సమస్యను చెప్పుకునే పరిస్థితి కూడా ఈ జమ్మలమడుగులో లేకపోవడం చాలా దారుణం ప్రతినిత్యం కూలికి పోతే గాని పూట గడవని పరిస్థితిలో ఉన్న ప్రజలు రోజుల తరబడి ఇలా కార్యాలు చుట్టూ తిరగాలంటే వారి వల్ల అవుతుందా వెంటనే ఆర్డీవో సమస్యలపై వస్తున్న ప్రజలను కలవాలని వారు విజ్ఞప్తి చేశారు ఈ సమావేశంలో సిపిఐ నాయకులు వెంకటరమణ ధనుంజయ పాల్గొన్నారు

# ఢిల్లీలో కాంగ్రెస్ పెద్దలను కలిసిన వేల్పుల శ్రీధర్



మదనపల్లె, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఓబిసి విభాగం అధ్యక్షులు మూలా వెంకట్రావు ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా, మదనపల్లి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ స్టేట్ ఓబీసీ అధికార ప్రతినిధి వేల్పుల శ్రీధర్ ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జాతీయ అధ్యక్షులు కెప్టెన్ అజయ్ సింగ్ యాదవ్,కాంగ్రెస్ ఏపీ వ్యవహారాల ఇంచార్జ్,ఎంపీ మాణిక్యం ఠాగూరులని బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వేల్పుల శ్రీధర్ మాట్లాడుతూ ఏపీలో కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిత్వం కోసం దరఖాస్తు చేసుకున్న వారందరూ పార్టీ పెద్దలను కలవడం జరిగిందన్నారు.ఇందులో భాగంగా తాను వారిని కలిసి మదనపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి చేపట్టినటువంటి కార్యక్రమాలను వివరించడం జరిగిందన్నారు.ఇందుకు వారు తనను ప్రత్యేకంగా ప్రశంసించారన్నారు.మున్ముందు మరింత కష్టపడి పనిచేయాలని,తద్వారా కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని సూచించారన్నారు.సామాజిక సమీకరణాల్లో భాగంగా మదనపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ టికెట్ బీసీ సామాజిక వర్గానికి చెందిన తనకు కేటాయిస్తే విజయం సాధిస్తానని వివరించడం జరిగిందన్నారు.

## మహిళల కోసం టిడిపి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన జరిగిందని టిడిపి అభ్యర్థి భూపేష్ రెడ్డి తల్లి సరస్వతమ్మ అన్నారు బుధవారం జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని 1 వార్డులో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి తల్లి సరస్వతమ్మ,భార్య జ్యోతమ్మ, చెల్లెలు ప్రశాంతమ్మ. ఈ సందర్భంగా సరస్వతమ్మ మాట్లాడుతూ మహానాడులో సూపర్ సిక్స్ పేరుతో మినీ మేనిఫెస్టో విడుదల చేశారన్నారు. మహిళల కోసం మంచి పథకాలు పొందుపరిచారన్నారు.ఇందులో భాగంగా ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్లు పైబడిన మహిళలకు నెలకు 1500 చొప్పున సంవత్సరానికి 18 వేల రూపాయలు, తల్లికి వందనం పథకం కింద పిల్లలను స్కూలుకు పంపే ప్రతి తల్లికి ఒక్కొక్కరికి 15000 చొప్పున ఎంతమందిని బడికి పంపిస్తే అంతమందికి వర్తింపజేసేలా,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఏడాది 3 గ్యాస్ సిలిండర్లు,ఇంటింటికి సురక్షిత మంచినీరు ఇలాంటి పథకాలు ప్రజలకు అందుబాటులోకి ఇచ్చి వారిని పూర్ టు రిచ్ అయ్యేలా పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మిస్తామని చెప్పి యువతను వైయస్ జగన్ మోసం చేశారన్నారు.రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిగా చేసుకుంటేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని అలాగే జమ్మలమడుగు అభివృద్ధి చెందాలంటే సైకిల్ గుర్తుపై ఓటు వేసి భూపేష్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో,నూర్జహాన్, రసుల, మాబున్ని, కౌసర్, రజియా, జరీనా, భాగ్యమ్మ, దేవమ్మ, మరియమ్మ, అన్వర్ భాష, నజీర్, గౌస్ మోదిన్, మున్నా, హుస్సేన్ పీర్, దస్తగిరి, జాకీర్, గైబు వల్లి, నాగూర్, గైబున, ప్రసాద్,రమేష్, షేక్షావలి, ఖాదర్, భాష, శ్రీనివాసులు, శంకర్,మోహన్, సురేష్ తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన మేఐహెల్ప్‌యు ఫౌండేషన్



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ : స్థానిక జమ్మలమడుగు తాతి రెడ్డి రామ లింగారెడ్డి హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న గర్భిణీ మహిళ అయినటు వంటి జి.ఈశ్వరమ్మకు డెలివరీ కొరకు %దీ%ం పాజిటివ్ రక్తం అత్య అవసరం కాగా వారు మేఐహెల్ప్‌యు ఫౌండేషన్ ఫౌండర్ మోరే.లక్ష్మణ్ రావుని సంప్రదించగా వారు వెంటనే స్పందించి.. బుధవారం మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యుడు అయిన యస్.అనిఫ్ గారి చేత బి పాజిటివ్ రక్తాన్ని రక్తదానం చేయించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణ్ రావు,ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్ తదితరులు పాల్గొన్నారు.రక్త దాత అయినటువంటి యస్.అనిఫకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎవరైనా దాతలు ఉంటే ఈ నెంబర్లను 8297253484, 9182244150. సంప్రదించాలని కోరారు.

## వైభవముగా వెంకటేశ్వర స్వామి దేవాలయం వార్షికోత్సవం



యర్రగుంట్ల మేజర్‌న్యూస్ పట్టణంలోని కోగటం రోడ్డులోని శ్రీదేవి , భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి దేవస్థాన పదవ వార్షికోత్సవం, వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం బుధవారం వేలాది భక్తుల నడుమ అంగరంగ వైభవంగా ఘనముగా నిర్వహించారు . తెల్లవారుజామున స్వామి వారి అభిషేకము అనంతరము హోమమము తర్వాత శ్రీదేవి భూదేవి వెంకటేశ్వర స్వామి కళ్యాణం శాస్త్రోత్తముగా వేద పండితులు రాజేష్ వారి బృందము నిర్వహించారు .యర్రగుంట్ల పట్టణ మరియు చుట్టు ప్రక్కల గ్రామాల నుండి వేలాదిగా భక్తులు హాజరై కల్యాణోత్సవంలో భక్తి శ్రద్ధలతో పాల్గొని కనుల లారా స్వామి వారి కళ్యాణమును తిలకించారు . అనంతరం దాతల సహకారముతో అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. ప్రధాన రహదార్ల లో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు గ్రామ ప్రజలు ఘనముగా గ్రామోత్సవము నిర్వహించారు .గ్రామోత్సవము లో కోలాట బృందం వారి కోలాటం జనాలను ఆకట్టుకున్నది .పై కార్యక్రమాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దేవస్థాన కమిటీ అన్ని ఏర్పాట్లు చక్కగా నిర్వహించారని పట్టణ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

## అక్రమ మద్యం బాటిల్స్ పట్టివేత

### సబ్ ఇన్‌స్పెక్టర్ కత్తి వెంకటరమణ..




వల్లూరు మేజర్‌న్యూస్: అక్రమంగా అమ్ముతున్న మద్యం బాటలను పట్టుకొని ఒక వ్యక్తిని అరెస్టు చేసిన వల్లూరు సబ్ ఇన్స్పెక్టర్ కత్తి వెంకటరమణ, పోలీసులు తెలిపిన వివరాల మేరకు మండల పరిధిలోని వల్లూరు గ్రామంలో అక్రమంగా మద్యం అమ్ముతున్నట్లు తెలుసుకొని పోలీస్ సిబ్బందితో కలిసి ఒక వ్యక్తిని పట్టుకొని అతని వద్ద నుంచి 20 అక్రమ మద్యం బాటిల్స్ ను స్వాధీనపరుచుకున్నా ఎస్సై, ఆ వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో ఎవరైనా అసాంఘిక పాలనకు పాల్పడితే కఠిన చర్యలు చట్టపరంగా తీసుకుంటామని అన్నారు..

## వీరబల్లిలో బ్యాంక్ ఆఫ్ బరోడా ఏర్పాటు



వీరబల్లి, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలో బుధవారం జాతీయ బ్యాంక్ అయిన బ్యాంక్ ఆఫ్ బరోడా ను ఏర్పాటు చేశారు. ఈ బ్యాంకును హైదరాబాద్ నేషనల్ డివిజనల్ మేనేజర్1 గోవింద ప్రసాద్ వర్మ మరియు అసిస్టెంట్ జనరల్ మేనేజర్ మరియు రీజినల్ హెడ్ తిరుపతి అయిన పోలు అమర్నాథ్ రెడ్డిలు కలిసి ప్రారంభించారు. ముందుగా అర్చకులు రామస్వామి ద్వారా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న వీర బల్లి మండలంలో ఏర్పాటు చేయడం ఆనంద దాయకం అన్నారు. ప్రజలను రైతులను వారి ఆర్థిక అభివృద్ధి కోసం వారికి అనుకూలంగా నేషనల్ బ్యాంక్ అయిన బ్యాంక్ ఆఫ్ బరోడా ఏర్పాటు చేయడమైనదని ,రైతులకు వ్యాపారస్తులకు ప్రజలకు మిగతా బ్యాంకుల కన్నా అన్ని సౌకర్యాలు కలవు అన్నారు. ముఖ్యంగా క్రాఫ్ లోను, గోల్డ్ లోన్ హౌస్ లోనూ, వ్యాపారస్తులకు లోను, వాహనాల లోనూ, తదితర లోను సదుపాయాలు తక్కువ వడ్డీతో రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు అంతేగాక ఏటీఎం సౌకర్యం కూడా అందుబాటులోకి తేవడం జరిగిం దన్నారు. కేవలం 500 రూపాయలతో అకౌంటు చేసు కోవచ్చని తెలిపారు గతంలో మండల కేంద్రంలో ఇటువంటి బ్యాంకులు లేక ప్రజలు నానా ఇబ్బంది ఎదుర్కొనేవారనీ, బ్యాంక్ ఆఫ్ బరోడా ఏర్పాటు చేయడంతో వీరబల్లి, ప్రజలకు రైతులకు నేటి నుండి ఆ సమస్య తీరినట్లు అయిందనీ ఆయన తెలిపారు . ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి, స్థానిక నాయకులు వీరనాగిరెడ్డి ధర్మారెడ్డి తాటిగుట్ల. శ్రీధర్ రెడ్డి, కులాయిరెడ్డి జడ్పిటిసి శివరాం, ఎంపీటీసీ పురుషోత్తం రెడ్డి బ్యాంక్ మేనేజర్ నాగవర్ధన్ రెడ్డి రైతులు ప్రజలు బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# అక్రమ రవాణా

సిద్ధవటం, మేజర్‌న్యూస్: సిద్ధవటం మండలం దేగల వారి పల్లె గ్రామపంచాయతీ పెన్నా నది నుండి పట్టపగలే ఇసుక అక్రమ రవాణా ను మాఫియా అక్రమ రవాణా చేస్తుంటే, అడ్డుకోవాల్సిన అధికారం యంత్రాంగం చూసి చూసినట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు కోడై కూస్తున్నారు . సచివాలయ పరిధిలో అన్ని శాఖల అధికారులు ఉన్న, పట్టపగలే ఇసుక అక్రమ రవాణా జరుగుతున్న దరిదాపుల్లోకి పోవడం లేదని సామాన్య ప్రజలు గుసగుసలాడుతున్నారు. బడా బాబులకు ఒక న్యాయం నిరుపేదలకు ఒక న్యాయం అంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంటి అవసరాలు నిమిత్తం ఇసుక దొరకని పరిస్థితిని ఉన్న, అక్రమ రవాణా చేసే వారికి దోచుకున్న వారికి దోచుకున్నట్లుగా వ్యవహారాలు ఉన్నాయని నిరుపేదలు ఇల్లు కట్టుకోవాలంటే ఒక ట్రాక్టర్ విలువ దాదాపు 3000 రూపాయలు కొనుగోలు చేస్తున్నామని, అక్రమ దారులు పట్టపగలే ప్రభుత్వ సొమ్ము లూటీ చేస్తున్న పట్టించుకోవడంలేదని ఆ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.

ఇదే విషయం ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ పి నాగరాజును వివరణ కోరగా దేగనవారిపల్లె పెన్నా నది నుండి ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నట్లు మాకు సమాచారం అందిందని ఆ ప్రాంతాలలో రవాణా జరగకుండా చూస్తామని రాత్రి వేళలో కూడా ఆ సిబ్బందిని ఏర్పాటు చేస్తామని ఎన్ఫోర్స్మెంట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు తెలియజేశారు.

## నాటు సారా తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్



నిమ్మనపల్లె మేజర్ న్యూస్: నాటు సారా అక్రమంగా తరలిస్తున్న ఓ వ్యక్తిని పోలీసులు అరెస్టుచేశారు. నిందితుడి అరెస్టుకు సంబంధించి బుధవారం నిమ్మనపల్లి లోకేష్ రెడ్డి మీడియాకు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి .. మండలంలోని రెడ్డివారిపల్లి గ్రామం పిట్టావాండ్ల పల్లికి చెందిన పారేసు వెంకట రమణ సుమారు 20లీటర్ల నాటు సారా తీసుకుని గ్రామానికి వస్తున్నట్లు సమాచారం అందడంతో సిబ్బందితో వెళ్లి ఊరికి దక్షిణ బాగాన నిందితున్ని అదుపులోకి తీసుకొన్నట్లు చెప్పారు. పట్టుబడిన వెంకటరమణ వద్ద నాటు సారా సీజ్ చేసిన అనంతరం పోలీస్ స్టేషన్ కు తరలించి విచారణ జరిపి అతనిపై కేసు నమోదుచేసి అరెస్టుచేశామన్నారు

# రాజంపేటలో సైకిల్ సవారీ ఎవరికో?

మొదటి పేజీ తరువాయి

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్: ఎన్నికల కోడ్ మొదలయింది. అభ్యర్థుల ప్రకటన కూడా రాజకీయ పార్టీలు వేగంగా ప్రకటిస్తున్నాయి. అయితే పార్లమెంటు కేంద్రమైన రాజంపేటలో అసెంబ్లీ నియోజకవర్గానికి టిడిపి అభ్యర్థి ప్రకటన విషయంలో నరాలు తెగిపోయే టెన్షన్ క్రియేట్ చేస్తూ టిడిపి అధిష్టానం ఆడుకుంటుందని పలువురు తెలుగు తమ్ముళ్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు వైసీపీ పార్టీ అభ్యర్థిని ప్రకటించి ప్రచారాన్ని ముమ్మరంగా సాగిస్తుంటే, టిడిపి మాత్రం ఇంకా అభ్యర్థిని ప్రకటించకుండా నేడు రేపు అంటూ నాన్చుండడంతో అభ్యర్థిని ఎప్పుడు ప్రకటిస్తారు, ఎప్పుడు ప్రచారానికి వెళ్లాలి, ఎప్పుడు ప్రజలను ప్రసన్నం చేసుకోవాలి, పోల్ మేనేజ్మెంట్ కోసం ఎలా ముందుకెళ్లాలని ఆలోచనలో చాలామంది నాయకులు కార్యకర్తలు దీర్ఘ ఆలోచనలో పడ్డారు. ఒకటి రెండు రోజుల్లో అభ్యర్థి ప్రకటన వస్తుందని సమాచారం అందడంతో అసలు రాజంపేట సైకిల్ రథసారథి ఎవరు అని ఎవరి లెక్కలు వారు వేసుకుంటున్నారు. పోటీ చేసేందుకు భారీగా అభ్యర్థులు రంగంలోకి దిగడంతో అభ్యర్థి ప్రకటన కష్టతరమైందని, అందుకే అభ్యర్థి ప్రకటనలో ఆలస్యం జరుగుతుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి ఒకటి రెండు రోజుల్లో రాజంపేట సైకిల్ సారథి నీ ప్రకటించిన ఉన్నారని సమాచారం.

### నాయకులు ఎక్కువ అవడంతో తికమక

రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గానికి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసేందుకు నలుగురైదుగురు అభ్యర్థులు పోటీ పడడంతో టిడిపి అధిష్టానం కూడా ఆచితూచి వ్యవహరిస్తుంది. సామాజిక వర్గాల వారీగా, గెలుపోటములపై లెక్కలు వేసుకుంటూ పార్లమెంట్ అభ్యర్థి విజయ అవకాశాలపై చర్చించుకుంటూనే ఎంపీ అభ్యర్థి ప్రకటనపై రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఎంపిక ఆధారపడి ఉంటుందని సమాచారం. రాజంపేటలో జిల్లా కేంద్రం అంశం, ఇతర పరిస్థితుల ప్రభావం వలన టిడిపికి కొంత అనుకూలత ఉంటుందని ఆలోచనతో ఇక్కడి నుండి పోటీ చేసేందుకు చాలామంది పోటీపడుతూ నేటికీ తమ చివరి ప్రయత్నాలు గట్టిగానే కొనసాగిస్తున్నారు. మరి ఎవరు ప్రయత్నం పలికి రాజంపేట సైకిల్ సారథిగా ఎన్నికయితారో వేచి చూడాలి

### నిశితంగా పరిశీలిస్తున్న అధిష్టానం,

రాజంపేట అసెంబ్లీ అభ్యర్థి పై టిడిపి అధిష్టానం నిశితంగా పరిశీలిస్తున్నట్లు సమాచారం. అతి త్వరలోనే ఈ సస్పెన్స్ కు తెరదించేందుకు సిద్ధమయ్యారు. రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి సామాజిక వర్గం కి అనుగుణంగా అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి ప్రకటన ఉంటుందని పలువురు తెలియజేస్తున్నారు. దీనితోపాటు అభ్యర్థి బలాబలాలు, రాజకీయ సమీకరణాలు, బలమైన వైసీపీ అభ్యర్థిని ఎదుర్కొనేందుకు అన్ని విధాల సమాలోచనలు చేసి టిడిపి అధిష్టానం అభ్యర్థిని ప్రకటించడం జరుగుతుందని టిడిపి నాయకులు తెలియజేస్తున్నారు. టిడిపి నుండి క్షత్రియ సామాజిక వర్గం , బలిజ సామాజిక వర్గం తో ఇతర సామాజిక వర్గాలు కూడా ముమ్మర ప్రయత్నం మరి టిడిపి అధిష్టానం రాజు రేపు మొగ్గు చూపుతోందో, రాయుడు వైపు మొగ్గుచూపుతోందో, లేక ఇతర సామాజిక వర్గాల వైపు మొగ్గు చూపుతుందో వేచి చూడాలి.మొత్తానికి అభ్యర్థి ఎవరైనా టిడిపి విజయానికి కృషి చేస్తామని టిడిపి శ్రేణులు ప్రకటిస్తుండడంతో ఈసారి రాజంపేటలో పోరు రసవత్తరంగా మారే అవకాశం ఉంది. మరి చూడాలి ఆకేపాటి కి ప్రత్యర్థిగా మరి ఎవరు రంగంలోకి దిగుతున్నారో

# కోడూరు నియోజకవర్గంలో స్వేచ్ఛయుత ఎన్నికలే లక్ష్యం

## చిట్వేలి మండలంలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఆర్వో

చిట్వేలి మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండల కేంద్రంలోని మిట్టపల్లి హరిజనవాడ రంప వారి పల్లి హరిజనవాడ ఎస్టీ కాలనీవాసులు సి కందుల వారి పల్లి పోలింగ్ కేంద్రానికి వెళ్లి తమ ఓటు హక్కును వినియోగించుకోవలసి ఉంది గత 40 సంవత్సరాల నుండి తమ ఓటు వేయడానికి అగ్ర కులాల వారు అడ్డు తగులుతూఉండేవారు స్థానిక మండల అధికారులు ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఎలాగైనా సరే ఇప్పుడు జరుగు సాధారణ ఎలక్షన్ లో ఓటు హక్కు వేయిస్తామని గ్రామాలకు వచ్చి ప్రజలలో చైతన్యం తీసుకురావడానికి నియోజకవర్గపు రిటర్నింగ్ ఆఫీసర్ లీలా రాణి తన సిబ్బందితో ఆ ప్రాంతాలని సందర్శించారు మండల అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని మీకు అందరికీ ఓటు వేసే అవకాశం కల్పించడానికి కృషిచేసి ఓటు వేయిస్తారని అవసరమైతే పోలింగ్ రోజున తను కూడా పోలింగ్ కేంద్రాన్ని సందర్శిస్తానని ప్రజలకు భరోసా ఇవ్వడం జరిగింది కోడూరు నియోజకవర్గపు రిటర్నింగ్ అధికారితో పాటు రాజంపేట డిఎస్పి సీఐ తాసిల్దార్ జ్ఞానేశ్వరి ఎండిఓ రంగారావు వీఆర్వోలు పంచాయతీ కార్యదర్శులు మొత్తం సమంత ప్రాంతాలను సందర్శించడం జరిగింది ప్రజాస్వామ్యంలో ఓటు చాలా విలువైనది ప్రతి ఒక్కరూ ఓటు వేసుకునే అవకాశం ఉండాలి ఎక్కడైనా సరే ఏ పోలింగ్ కేంద్రంలోనైనా పోలింగ్ సరిగా జరగలేదని ఎవరైనా సరే పోలింగ్ జరగకుండా ఎలాంటి కార్యక్రమాలు చేపట్టిన కఠినంగా వ్యవహరిస్తామని



అవసరమైతే కేసులు కూడా బుక్ చేసి వారిని అరెస్టు చేయడం కూడా జరుగుతుంది అని హెచ్చరించడం జరిగింది స్థానికవాసులు కొండంత ధైర్యంతో ఈసారి ఎలాగైనా సరే మేమంతా ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవకాశం కలుగుతుందని ఓటు వేయడానికి ఎదురుచూస్తున్నారు మాకు కూడా ప్రజాస్వామ్యం వచ్చిందని మాకు నచ్చిన ప్రతినిధికి మేము ఓటు వేసుకునే అవకాశం కలిగిందని అందుకు ఆర్వో లీలావతికి సంబంధిత పోలీస్ శాఖ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది సంబంధిత గ్రామాల ప్రజలు అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

# పదవ తరగతి పరీక్షలు ప్రశాంతగా జరగాలి

మొదటి పేజీ తరువాయి

లక్కిరెడ్డిపల్లె, మేజర్‌న్యూస్: 10 వ తరగతి పబ్లిక్ పరీక్షలు ఎలాంటి సంఘ టనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో సజావుగా జరగాలని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధ వారం లక్కిరెడ్డిపల్లె జిల్లా పరిషత్ బాలికలు, బాలుర ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి పరీక్షల నిర్వహణను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా పరీక్ష కేంద్రాల వద్ద కొంతమంది బయట వ్యక్తులు గుంపుగా ఉండడం పై విద్యాశాఖ మరియు పోలీస్ అధికారుల పై కలెక్టర్ అసంతృప్తి వెలిబుచ్చారు. బయట వ్యక్తు లందరినీ పరీక్షా కేంద్రాలకు దూరంగా పంపించాలని, పరీక్ష మొదలైన పిదప కేంద్రాల్లోకి ఇతరులు ఎవరిని అనుమతించరాదని సూచించారు. కట్టుదిట్టంగా పరీక్షలను నిర్వహించాలని డిఈఓ ను ఆదేశించారు.అనంతరం పదవ తరగతి పరీక్షలు ఉదయం ఎన్ని గంటలకు మొదలవుతాయి, పరీక్షా కేంద్రంలోకి విద్యా ర్థులను ఎన్ని గంటలకు అనుమతిస్తున్నారు, కేంద్రాలలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కనీస సౌకర్యాలు ఉన్నాయా, త్రాగునీరు, వైద్య శిబిరం ఏర్పాటు తదితరాలపై పరీక్షా కేంద్రం హెడ్మాస్టర్, ఇన్విజిలేటర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు కట్టుదిట్టంగా జరుపుటకు చీఫ్ సూపరింటిండెన్స్, ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ అధికారులు కృషి చేయాలన్నారు. అన్ని పరీక్షా కేంద్రాలను నో ఫోన్ జోన్‌గా ప్రకటించడం జరిగినదని మరియు ఎక్కడా కూడా మాస్ కాపీయింగ్ జరగకుండా పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో 144 సెక్షన్ ను కట్టుదిట్టం గా అమలు చేయాలని పోలీస్ మరియు విద్యా శాఖ అధికారులకు సూచిం చారు. పరీక్షా కేంద్రానికి ఎవ్వరు కూడా



ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకువెళ్లకూడదన్నా రు. ప్రతి పరీక్షా కేంద్రం నందు అవసరమైన విధంగా పోలీస్ బందోబస్తు ఏర్పా టు చేయాలని స్థానిక పోలీస్ అధికారికి సూచించారు. ఏదైనా సమస్య ఉంటే వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలని విద్యాశాఖ మరియు పోలీస్ అధి కారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాలలో కాపీయింగ్ ను పూర్తిగా అరికట్టా లని, కాపీయింగ్ ప్రోత్సహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి విద్యార్థి ఎటువంటి ఇబ్బంది లేకుండా పరీక్ష రాసే విధంగా కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ శివప్రకాష్ రెడ్డి, చీఫ్ సూపరిం టిండెంట్లు, పోలీస్ అధికారులు, విద్యాశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గోంటువారి పల్లెలో సి.ఐ. పల్లె నిద్ర



కాశినాయన, మేజర్‌న్యూస్ : కాశినాయన మండలం గొంటు వారి పల్లెలో మంగళవారం పల్లె నిద్ర కార్యక్రమం సర్కిల్ ఇన్స్పెక్టర్ చిరంజీవి నిర్వ హించారు ఈ సందర్భంగా గ్రామ ప్రజలను ఉద్దేశించి రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఘర్షణలకు దిగకుండా గుంపులు గుంపులుగా ఉండకుండా అల్లర్లు సృష్టించకుండా ప్రలోభాలకు లొంగకుండా నిక్కచ్చిగా ఎవరి ఓటును వారు వినియోగించుకోవాలని అలా కాకుండా మధ్యము డబ్బు ఇతర వాటికి ప్రలోభవాలకు లొంగకూడదు అన్నారు కొత్త వ్యక్తులు ఎవరైనా ఉంటే గ్రామాలలో సమాచారం ఇవ్వాలని తెలిపారు. తమ ఓటును నిర్భయంగా వేసుకోవచ్చు అని ధైర్యాన్ని ప్రజలకు తెలియజేశారు టీ బంకుల దగ్గర గుం పులు గుంపులు చేరి రాజకీయ నాయకుల మాటలతో ఘర్షణలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ కాశన్న హెడ్ కానిస్టేబుల్ మల్లికార్జున కానిస్టేబుల్ రవితేజ రాజా గొంతు వారి పల్లె గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రక్షక దళాలతో శాంతి భద్రతల పరిరక్షణ



రైల్వే కోడూరు, మేజర్‌న్యూస్ : గ్రామాలలో శాంతి భద్రతల కోసం ప్రజలకు గ్రామ పరి రక్షక దళాలతో రక్షణ కల్పిస్తున్నట్టు సీఐ బాబు తెలిపారు. బుధవారం ఓబనపల్లిలో నేరాల నియంత్రణలో భాగంగా ప్రజలకు అవగాన కల్పించారు. నేరాల నియంత్రణకు గ్రామ రక్షక దళాలలు కీలక పాత్ర పోషించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాత్రి వేళల్లో దొంగ తనాలు, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ఎప్పటికప్పుడు గ్రామాల్లో గస్తీ తిరుగాలన్నారు. గ్రామాల్లో కొత్త వ్యక్తుల రాక, భారీ విధ్వంసాలకు రూప కల్పలన వంటి వాటిపై నిఘా ఉంచి పోలీసులకు తగిన సమాచారం ఇవ్వాలని సూచించారు. దొంగల ముఠాకు సంబంధించిన సమాచారం తెలుసుకొని గ్రామాల్లో ప్రజలకు తగిన అవగాహన కల్పించాలన్నారు. నేరాల నియంత్రణ కోసం ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఎప్పటికప్పుడు ఏదైన కొత్త విషయం తెలిసినప్పుడు పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. మహిళలపై జరుగుతున్న నేరాల నియంత్రణ కోసం ప్రత్యేక టీమ్ లు పని చేస్తున్నాయని తెలిపారు. అలాగే శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా గ్రామాల్లో నిర్బంధ తనిఖీలు చేపడుతున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో సీఐ టి. బాబు, ఎస్.ఐ. డాక్టర్ నాయక్, పోలీస్ సిబ్బంది, కేంద్ర బలగాలు పాల్గొన్నారు.

## రాచమల్లు రవిశంకర్ రెడ్డి గారిని పరామర్శించిన కడప మేయర్ సురేష్ బాబు, డిప్యూటీ సీఎం అంజాద్ భాషా



మైదుకూరు, మేజర్‌న్యూస్ : హైదరాబాద్ సిటీ లోని ఎస్ ఆర్ నగర్ నందు ఇటీవల విజయవాడ నుంచి వచ్చేటప్పుడు జరిగిన రోడ్ ప్రమాదము లో మెడ కు శస్త్ర చికిత్స చేపించుకుని విశ్రాంతి తీసుకుంటున్న వైఎస్ఆర్సిపి సేవాదళ్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ %ది% కడప నియోజక వర్గ అసెంబ్లీ ఎన్నికల పరిశీలకులు రాచమల్లు రవిశంకర్ రెడ్డి గారిని కడప నగర మేయర్ నగర మేయర్, వైఎస్ఆర్సిపి వైఎస్ఆర్ జిల్లా అధ్యక్షులు- కడప %ది% రాజంపేట పార్లమెంట్‌ల రీజినల్ కోఆర్డినేటర్ సురేష్ బాబు, డిప్యూటీ సీఎం అంజాద్ భాషా పరామర్శించి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు.

## గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్న స్మగ్లర్లపై పోలీసుల దాడులు



మైదుకూరు, మేజర్‌న్యూస్ : గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్న స్మగ్లర్లపై పోలీసుల దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో నలుగురు (4) గంజాయి స్మగ్లర్లను అరెస్ట్ చేసి సుమారు 12.100 కేజీలు బరువున్న ఎండు గంజాయి సంచులను, ఒక మోటార్ సైకిల్ స్వాధీనం కడప జిల్లా ఎస్పీ సిద్దార్థ కౌశల్ ఆదేశాల మేరకు, మైదుకూరు డి.ఎస్.పి టి.వెంకటేశులు సూచనల మేరకు, రాబడిన సమాచారము పై, మైదుకూరు అర్బన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్, ఏపీ మస్తాన్, ఎస్.ఐ. ఎన్. రాజారాజేశ్వర రెడ్డి, ఎస్.ఐ. బి. ఘణ మద్దిలేటి, వారి సిబ్బంది. ద్వారా నిఘా ఉంచి, బుధవారం సాయంత్రము గంటలప్పుడు మైదుకూరు టౌన్ వీణ విజయ రామ రాజు కాలనీ నందు, సామ్బా రావు వెంకటయ్య ఏ సుబ్బరాయుడు కొట్టము వద్ద క్రింద తెలిపిన గంజాయి స్మగ్లర్ లను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి సుమారు 12.100 కేజీలు బరువున్న ఎండు గంజాయి, ఒక మోటార్ సైకిల్ స్వాధీన పరచుకున్నారు. అరెస్ట్ కాబడిన ముద్దాయిలు మదెం సుస్మంత్ కుమార్, గంధం సుబ్బారాయుడు, మేకల సునీల్ వయస్సు సాంబరావు వెంకటయ్య ఏ సుబ్బరాయుడు ముద్దాయిల వద్ద నుండి స్వాధీనపరుచుకున్న సుమారు 12.100 కేజీలు బరువున్న ఎండు గంజాయి విలువ సుమారు లక్షా ఇరవై వేల రూపాయలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మండలంలో విద్యుత్ సమస్యలను పరిష్కరించరా ?

### ట్రాన్స్‌కో ఏఈని ప్రశ్నించిన ఎంపిటిసి భాస్కర్ రెడ్డి



ఖాజీపేట, మేజర్‌న్యూస్: ఖాజీపేట మండలంలోని ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను పరిష్కరించరా.! విద్యుత్ వ్యవస్థ మీ పరిధిలోకి రాదా ? అంటూ తెలుగుదేశం పార్టీ నాయకుడు ఎంపీటీసీ చంద్ర భాస్కర్ రెడ్డి బుధవారం విలేకరులతో మాట్లాడుతూ స్థానిక ట్రాన్స్‌కో ఏఈ ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఎంపిటిసి భాస్కర్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ మండల కేంద్రంలోనిగర్ల్స్ హై స్కూల్ పక్కన ఏటూరు కాలనీ మరియు రావులపల్లి గ్రామానికి చెందిన రైతు బొర్రా రామచంద్ర రెడ్డి వ్యవసాయ పొలంలో కూడా విద్యుత్ తీగలు చేతికిందే ఎత్తులో వేలాడుతూ ప్రమాదకరంగా మారాయని దీంతో స్థానికులు ఆందోళన చెంది సమస్యను పలుమార్లు మండల ట్రాన్స్‌కో ఏఈ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు .విద్యుత్ తీగలను సరిచేయాలని గతంలో విద్యుత్ అధికారులను కోరిన పట్టించుకోలేదని అదేవిధంగా ఏ చిన్న సమస్య వచ్చిన విద్యుత్ సరఫరా గంటల పాటు నిలిపివేస్తున్నారని ఈ విషయాలన్నీ బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఏ ఈ దృష్టికి తీసుకెళ్లామని ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రస్తుత వేసవి కాలంలో విద్యుత్ వ్యవస్థను పటిష్టం చేసి ప్రజలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం రాకుండా చూడాలని భాస్కర్ రెడ్డి కోరారు.

## ఉపకార వేతనంకు ధరకాస్తు చేసుకోండి

రాయచోటి, మేజర్ న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము వారు అపరిశుభ్ర వృత్తులు నిర్వహిస్తున్న వారి పిల్లలకు ఉపకారవేతనము మంజూరు చేయుటకు అవకాశము కల్పించారని,కావున అన్నమయ్య జిల్లాలోని అర్హులైన విద్యార్థులు ఉపకారవేతనము పొందుట కొరకు సంబంధిత సచివాలయములోని వెల్ఫేర్ మరియు విద్యా సహాయకులు,వార్డు ఎడ్యుకేషన్ మరియు డాటా ప్రాసెసింగ్ సహాయకులు వారిని సంప్రదించి ఏప్రిల్ 10 తేదీ లోపు నవశకము వెబ్సైటులో దరఖాస్తు నమోదు చేసుకొనవలెననీ జిల్లా ఎస్సీ సంక్షేమ మరియు సాధికార అధికారి తెలియజేశారు.

## అక్రమ పెన్షన్ మంజూరు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

### సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతి



మదనపల్లె, మేజర్‌న్యూస్ : కురబలకోట మండలం,ముదివేడు సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్ ముదివేడు గ్రామానికి చెందిన రొయ్యల గణేష్ భార్య రొయ్యల మంజులకు మంజూరు చేసిన అక్రమ పెన్షను రద్దు చేసి అందులో బాధ్యులైన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో డిటికి వినతి పత్రం అందజేశారు. బుధవారం సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వెంకటేష్, ఏఐకెఎం రైతు సంఘం నాయకులు పోరెడ్డి రమణారెడ్డిల సంయుక్త ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేసి సమస్యను వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు.దీనిపై వారు మాట్లాడుతూ ఈ సమస్యపై ఇదే నెల 12వ తేదిన సబ్ కలెక్టర్ కార్యాలయంలో పిర్యాదు చేయడం జరిగిందని గుర్తు చేశారు.అయినా స్పందన లేకపోవడంతో రెండవ పర్యాయం అధికారులకు సమస్యను వివరించామని చెప్పారు.మంజుల ప్రలోభాలకు తలొగ్గిన వెల్ఫేర్ అసిస్టెంట్ ఆమె భర్త రొయ్యల గణేష్ స్థానంలో మూడు దశాబ్దాల క్రితం చనిపోయిన కే.మహబూబ్ బాషా అనే వ్యక్తిని చేర్చి అక్రమ పద్ధతిలో పెన్షన్ మంజూరు చేయడం జరిగిందని చెప్పారు.కావున అక్రమంగా మంజూరు చేసిన పెన్షన్ ను రద్దు చేసి,అర్హత కలిగిన లబ్ధిదారులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.న్యాయం జరగని పక్షంలో దశలవారీగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు.అక్రమ పద్ధతిలో పెన్షన్ మంజూరు చేయడం పైన సంబంధిత అధికారులు విచారణ జరిపితే వాస్తవాలు బయట పడుతాయని,తాము కూడ ఆధారాలు అందజేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో రాజేష్ కుమార్, హరి, సుబ్రహ్మణ్యం, రమేష్, సురేంద్రులు పాల్గొన్నారు.

## నేడు మదనపల్లెలో ఎంపీ మిథున్ రెడ్డి పర్యటన

### వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్ అహ్మద్



మదనపల్లె, మేజర్‌న్యూస్ : రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి నేడు అనగా (గురువారం) మదనపల్లి పట్టణంలో విస్తృతంగా పర్యటిస్తారని,ఆయన పర్యటనను వైకాపా నాయకులు జయప్రదం చేయాలని అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థి నిసార్ అహ్మద్ పేర్కొన్నారు. బుధవారం కాలనీ గేటులోని వైఎస్ఆర్సీపీ కార్యాలయంలో ఏపీ ఎండీసీ చైర్ పర్సన్ షమీమ్ అస్లాం,అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా, మున్సిపల్ చైర్ పర్సన్ వి.మనూజా రెడ్డిలతో కలిసి కౌన్సిలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపీతోపాటు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి,మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి పలు కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు.ఇందులో భాగంగా మధ్యాహ్నం 2 గంటలకు మదనపల్లి టౌన్ జెసిఎం ఫంక్షన్ హాల్ (మిషన్ కాంపౌండ్)లో ప్రజా సంఘాలు,కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్,పట్టణ ప్రముఖులు మదనపల్లి నియోజకవర్గ పెద్దలతో సమావేశం నిర్వహిస్తారన్నారు.మధ్యాహ్నం గంటలకు మదనపల్లి టౌన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ (కాలనీ గేట్ ) నందు మదనపల్లి నియోజకవర్గ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తారన్నారు.సాయంత్రం 6 గంటలకు మదనపల్లి టౌన్ దేశాయ్ ఫంక్షన్ హాల్ ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా కౌన్సిలర్లు,మండల అధ్యక్షులు జేసీఎస్ కన్వీనర్లు మదనపల్లి టౌన్ ప్రముఖులతో సమావేశం నిర్వహిస్తారన్నారు.ఎన్నికలు సమీపిస్తున్న వేళ మదనపల్లి నియోజకవర్గంలో గెలుపే లక్ష్యంగా వైసిపి కౌన్సిలర్లు,ప్రజా ప్రతినిధులు,సచివాలయం కన్వీనర్లు,జెసి ఇన్చార్జులకు ఎంపీ మిథున్ రెడ్డి దిశా నిర్దేశం చేస్తారన్నారు.కావున నియోజకవర్గంలోని మూడు మండలాల నుండి పార్టీ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు హాజరుకావాలన్నారు.

## జాతీయ స్థాయిలో విజేతలుగా నిలిచిన మిట్స్ విద్యార్థులు



మదనపల్లె, మేజర్‌న్యూస్ : మదనపల్లి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు బి.టెక్ – కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగంలో మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఆవిష్కార్ – స్టూడెంట్ ఇన్నోవేషన్ కాంపిటిషన్ ఫర్ స్టార్ట్ అప్ లో ఐడియా ప్రెజెంటేషన్ ఈవెంటులో ప్రతిభ కనపరిచి జాతీయ స్థాయిలో విజేతలుగా నిలిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు.ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ మంగళగిరిలోని కె.ఎల్ యూనివర్సిటీలో జరిగిన పోటీలలో సి.ప్రణతి,లక్ష్మి తనూజ మరియు నాగాశ్వేతలు ఐడియా ప్రెజెంటేషన్ ఈవెంటులో సెమి రోబోటిక్ వీడ్ కట్టర్ అండ్ సాయిల్ మానిటరింగ్ సిస్టంను ప్రదర్శించినందుకుగాను జాతీయ స్థాయిలో టాప్ 3వ స్థానంలో నిలిచినట్లు ఆయన అన్నారు.గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రము మరియు జ్ఞాపికను అందజేసినట్లు,ఈ విద్యార్థులను కరెస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువ రాజ్, విభాగాధిపతి డాక్టర్ శ్రీదేవి తదితరులు అభినందనలు తెలియజేశారు.

## సి ఈ మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీ ఎలక్ట్రిసిటీ స్టాఫ్



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ :మండల పరిధిలోని డాక్టర్ ఎన్టీఆర్ ఆర్టిపిపి నందు తీయగా బాధ్యతలు చేపట్టిన గౌరీపతిని బుధవారం ఏపీ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉన్న శివయ్య జెన్కో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం గంగాధర లతో కలిసి సి ఈగా బాధ్యతలు చేపట్టిన గౌరీ పతికి పుష్పగుచ్చం తో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ కార్మికుల జెన్కో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ రాము, రాష్ట్ర నాయకులు శ్రీనివాసులు, ఆర్టిపిపి రీజినల్ ప్రెసిడెంట్ రాజేష్, రమణయ్య, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## సీఈగా బాధ్యతలు చేపట్టిన గౌరీపతి



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : డాక్టర్ ఎం వి ఆర్ ఆర్టిపిపి నూతన చీఫ్ ఇంజనీర్గౌరీపతి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఈ ఈ ఎఫ్ ఎం ఎన్ సిద్దయ్య, ఎస్పీఎఫ్ అసిస్టెంట్ కమాండర్ రాధాకృష్ణ , రిజర్వ్ ఇన్స్పెక్టర్ రమేష్ మరియు సబ్ ఇన్స్పెక్టర్ వారి ఆధ్వర్యంలో కవాతు నిర్వహించి పరిపాలన భవన్ వద్ద ఘన స్వాగతం పలికారు. అనంతరం పరిపాలన భవన్లో ఇన్‌చార్జ్ సిఈగా ఉన్న సోమశేఖర్ రెడ్డి, నూతన చీఫ్ ఇంజనీర్‌కి బాధ్యతలు అప్పజెప్పారు.

## షాజహాన్ బాషాకు అపూర్వ స్వాగతం పలికిన జనసేన నాయకులు



మదనపల్లె,మేజర్ న్యూస్ : జనసేన టిడిపి, బిజెపి మదనపల్లి నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ బాషాని మదనపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో మదనపల్లి జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు,నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ సభ్యులు మరియు చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీమతి ధారం అనిత,జనసేన సీనియర్ నాయకులు దారం హరి ప్రసాద్ మరియు మదనపల్లి పట్టణ అధ్యక్షులు నాయిని జగదీష్ ఆధ్వర్యంలో మదనపల్లి జనసేన నాయకులు కార్యకర్తలు మరియు వీర మహిళలు షాజహాన్ బాషాను బుధవారం రాత్రి అపూర్వ స్వాగతం పలికి, జనసేన పార్టీ కార్యాలయానికి ఆహ్వానించి వారిని,వారి పరివారాన్ని సాలువలతో సత్కరించి షాజహాన్ బాషాకి పుష్పగుచ్చం అందజేసి మదనపల్లి జనసేన పార్టీ తరపున వారికి సంపూర్ణ మద్దతు ప్రతి ఒక్కరు ఇస్తామని ముక్తకంఠంతో తెలిపారు. అలాగే ఈ సందర్భంగా దారం అనిత మాట్లాడుతూ మదనపల్లి జిల్లా కావడానికి తను ప్రత్యేక శ్రద్ధ చూపించాలని,కచ్చితంగా ప్రభుత్వం రాగానే ఈ యొక్క మదనపల్లి జిల్లా విషయంలో ప్రభుత్వంతో మాట్లాడి మదనపల్లి నియోజకవర్గాన్ని జిల్లా చేయాలని ఈ సందర్భంగా కోరారు.అలాగే శ్రీరామ రామాంజనేయులు మాట్లాడుతూ కచ్చితంగా షాజహాన్ బాషాకి తన సంపూర్ణ మద్దతు ఉంటాదని తెలియజేశారు.ఈ సందర్భంగా మదనపల్లి ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ బాషా మాట్లాడుతూ కచ్చితంగా మదనపల్లి జిల్లా చేసేలాగా తాను మదనపల్లి నియోజకవర్గం ప్రజల తరపున పోరాటం చేసి,మదనపల్లి జిల్లా సాదిస్తామని మదనపల్లిని తన ఇంటిగా భావించి తనవంతు సహాయ సహకారాలు అందించి తను ఎమ్మెల్యే కాగానే మదనపల్లిలో ఉన్న ప్రజల ప్రతి ఒక్క సమస్యలను తీర్చడమే తన లక్ష్యంగా పనిచేస్తానని అందరికీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వీర మహిళలు మల్లికా, రూప, రేఖ, మంజుల, సరోజమ్మ, భూదేవి, నందిని,శివమ్మ,సరస్వతి,రమణమ్మ, వెంకట,రమణమ్మ ,సుబ్బమ్మ, జనసేన నాయకులు చంద్రశేఖర్,కుప్పాల శంకర్, అశ్వత్, శ్రీనాథ్, సిద్దయ్య, శ్రీనివాసులు శంకర్,అశోక్,గంగాధర్,శీన,పతి,మల్లికార్జున,సుప్రీం హర్ష, జనసేన సోను,యాసీన్,పవన్,చంద్ర,యోగి బాబు, వసంత్, సత్య, నవాజ్, అభినవ్, రియాన్,గోపాల్,గురు రాయల్, వినయ్, బాలు, కిరణ్, సాయి, భాను, సందీప్, నవీన్, కౌశిక్, రమేష్, కిరణ్, చిన్న రెడ్డి, గణేష్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## అత్యాధునిక పరికరాలతో బంగారు సీనయ్య హాస్పిటల్ ప్రారంభం



బద్వేలు, మేజర్‌న్యూస్: అన్నీ వృత్రులే కల్లా వైద్య వృత్తి చాలా గొప్పదని వైద్య వృత్తి ద్వారా ప్రాణాలను కాపాడవచ్చునని కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి,ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి,ఎమ్మెల్యే డాక్టర్ సుధా పేర్కొన్నారు బుధవారం బద్వేలు మున్సిపాలిటీలోని పోరుమామిళ్ల బైపాస్ రోడ్డు లో ప్రజల సౌకర్యార్థం నూతనంగా నిర్మించిన బంగారు సీనయ్య హాస్పిటల్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని వైద్య వృత్తి చాలా గొప్పదని అన్నివేళలా అందుబాటులో ఉండి సేవలు అందించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు దేవసాని ఆదిత్యరెడ్డి.సగర కార్పొరేషన్ చైర్పర్సన్ గానుపెంట రమణమ్మ.గిద్దలూరు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు బంగారు సీనయ్య.కూడా చైర్మన్ గురు మోహన్. పంచాయతీ రాజ్, రూరల్ డెవలప్మెంట్ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్యం వెంకటసుబ్బారెడ్డి. బద్వేలు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సింగమాల వెంకటేశ్వర్లు. ఈగ.యద్దారెడ్డి. కౌన్సిలర్ చెవుల వెంకటేశ్వర్లు. బోడపాడు రామసుబ్బారెడ్డి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బద్వేలు మండల అధ్యక్షులు మల్లేశ్వర్ రెడ్డి. ప్రజలు పాల్గొన్నారు

## ఎన్నికల సంగ్రామానికి సమర శంఖం పూరించిన షాజహాన్ బాషా

### కురుడుమలై దేవస్థానంలో ప్రత్యేక పూజలు
### రామసముద్రం మండలంలో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం





మదనపల్లె, మేజర్ న్యూస్: ఎన్నికల సమరానికి మదనపల్లె నియోజక వర్గం ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ బాషా సమర సంఖం పూరించారు.ఇందులో భాగంగా కురుడుమలైలో ప్రసిద్ధి గాంచిన వినాయకుడి ఆలయంలో షాజహాన్ బాషా ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం రామసముద్రం మండల అధ్యక్షుడు విజయ్ గౌడ్ మరియు కార్యకర్తలు నడుమ కురుడమలై ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు తీసుకొని అనంతరం రామసముద్రం మండలం బరడేపల్లి నందు ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు.ప్రజల ఆశీస్సులతో అంతా విజయమే కలుగుతుందని పార్టీ నాయకులు,అభిమానులు ఆశాభావం వ్యక్తం చేశారు.అదే క్రమంలో రామసముద్రంలో వాల్మీకి విగ్రహానికి పూలమాల వేసి వాల్మీకుల అండంగా నిలిచి గెలిపించాలని కోరారు. అదేవిదంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి రాజ్యాంగ నిర్మాతకు నివాళులర్పించారు.ఈ సందర్భంగా షాజహాన్ బాషాకు తెలుగుదేశం కుటుంబ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ప్రజలకు అభివాదం చేస్తూ అయన ముందుకు సాగారు.తెలుగు దేశం పార్టీని గెలిపిస్తే,ఎన్డియే ఆధ్వర్యంలో కేంద్రం నుండి అధికంగా నిధులు రాబట్టడంతోపాటు రాష్ట్ర అభివృద్ధి జరిగే విధంగా ప్రాధాన్యత ఉంటుందన్నారు.అలాగే చెంబకూరులో విజయ్ గౌడ్ ఆధ్వర్యంలో టిడిపి జనసేన బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి మాజీ శాసన సభ్యులు షాజహాన్ బాషాకు జంగాలపల్లి ప్రజలు సాదర స్వాగతం పలికారు.టిడిపి టిడిపి సూపర్ సిక్స్ పథకాలు గురించి స్థానిక మహిళలు, ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో నాయకులు జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు, ఆర్.జె.వెంకటేష్, ఎస్.ఏ.మస్తాన్, యాలగిరి దొరస్వామి నాయుడు,నాదెళ్ల విద్యా సాగర్, షంషీర్, నాగూర్ వలి,బీబీ సైదు,బాలమాలి శేఖర్,పూలకుంట్ల హరిబాబులతో పాటు పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ విభాగ ఆరోగ్య పోషికరణ



కలసపాడు, మేజర్‌న్యూస్ : కలసపాడు మండలం దిగువ తంబళ్లపల్లె గ్రామంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో ప్రకృతి వ్యవసాయ విభాగ ఆరోగ్య పోషక కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో దీర్ఘకాలిక రోగాలను ఎలా నివారించుకోవాలో వివరించడం జరిగినది మెంతులు అవిశ గింజలు చియా గింజలు గుమ్మడికాయ గింజలు బాదంపప్పు ఖర్జూరం మొదలగు సిరి ధాన్యాలులతో లడ్డు తయారు చేసుకొని తినడం వల్ల శరీరం లో వచ్చే అనేక అనేక రకమైన రోగాలను నివారరించవచ్చును సిరిధాన్యాల విత్తనాలను లడ్డు రూపంలో కాకుండా సిరి విత్తనాలను నీటిలో రాత్రి నానపెట్టి ఉదయం నీటిని అల్లంతో కలిపి సేవించడం వలన శరీరంలో పోషక విలువలు బిపి షుగర్ కాంట్రోల్ లో ఉంటుందని విమర్శిన్ ట్రైనర్స్ కె.పావని, డి.నూతన శ్రీ తెలపడం జరిగినది అలాగే శరీరం లో ఏర్పడే రుగ్మతలను తొలగించుకోవచ్చు అని సంఘ సభ్యులకు వివరిం చడం జరిగినది. అలాగే యం. టి. శ్రీలక్ష్మి మాట్లాడుతూ సిరి ధాన్యాలతో పాటు సంఘ సభ్యులు 365 రోజులపాటు ఎ. టి. యం. ప్రతి వక్కరు వేసుకో గల్గితే పౌష్టిక ఆహారం తో పాటు విషరహిత ఆకుకూరలు కూరగాయలు గడ్డ జాతి తీగ జాతి పలు రకాల కూరగాయలను ప్రకృతి వ్యవసాయంలో పండిం చుకో వచ్చానరు ఈ సమావేశం లో పాల్గొన్న వారు వి.ఓ.ఎ. వజ్ర కుమారి, యన్. యఫ్. ఎ. ప్రత్యూష, యల్ట్ రామకోటి ఐసిఆర్పిలు మరియు సంఘ సభ్యులు నాగేష్, దీనమ్మ, వాణి, సౌమ్య వ్యవసాయ రైతులు ప్రజలు పాల్గొన్నారు.

## భూకబ్జాదారులకు కొమ్ముకాస్తూ పేదలపై పెత్తనమా..!

### కడప జిల్లా అధ్యక్షులు నాగ దాసరి ఇమ్మనేయులు



బద్వేల్, మేజర్‌న్యూస్ : రెవెన్యూ యంత్రాంగం భూక బ్జాదారులకు కొమ్ముకాస్తూ పేదలపై పెత్తనం చెలాయిం చడం సిగ్గుచేటని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు నాగ దాసరి ఇమ్మానుయేల్ పేర్కొన్నారు బుధ వారం జె.వి భవన్ లో పట్టణ సమితి ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఇమ్మాను యేలు మాట్లాడుతూ బద్వేలు నియోజకవర్గంలో వేల ఎక రాలు అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను కాపాడలేని రెవెన్యూ యంత్రాంగ నిర్లక్ష్య వైఖరే నేటి భూ పోరాటాలకు నాంది అని ఆయన తెలిపారు.గోపవరం మండలం పి.పి. కుంట వద్ద 1561 సర్వేనెంబర్ లో సిపిఐ అనుబంధ సంఘమైన వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గత రెండు నెలల క్రితం భూ పోరాటం నిర్వహించారు. ఇక్కడ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలకు సంబంధించిన పేదలు బడుగు బలహీన వర్గాలు వందల సంఖ్యలో గుడిసెలు వేసుకొని ఎలాంటి సౌకర్యాలు లేనప్పటికీ అక్కడే కాపురం ఉంటూ జీవిస్తున్నారు. అధికార పార్టీ పాలకుల వారి అడుగులకు మడుగులు ఒత్తుతున్న రెవెన్యూ యంత్రాంగం కొంతమంది రౌడీ మూకలు శు క్రవారం జెసిపి తో వెళ్లి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి రెవిన్యూ పోలీసుల సమక్షంలో రౌడీ మూకలు స్త్రీలపై దాడి చేయడం సిగ్గుచేటు దుర్మార్గమైన చర్య అని ఈ సంఘటనను దళిత హక్కుల పోరాట సమితి తీవ్రంగా ఖండిస్తున్నదని వారు తెలిపారు.పోలీసు యంత్రాంగం మీ సమక్షంలో దాడి చేసిన వారిపై కేసులు నమోదు చేయాలని వారన్నారు. రెవె న్యూ యంత్రాంగం బద్వేలు నియోజకవర్గంలో కబ్జాకు గురైన ప్రభుత్వ స్థలాలు ఇళ్ల స్థలాలు స్వాధీనం చేసుకుని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని అలాగే 1561 సర్వేనెంబర్‌లో గుడిసెలు వేసుకున్న వారికి ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని లేనిపక్షంలో నియోజకవర్గంలో దళి తులను కూడగట్టి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని,అలాగే దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నియోజకవర్గంలో కబ్జాకు గురైన భూములను వందల ఎకరాలు బినామీ పేర్ల మీద ఉన్న భూములను అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లో కంచెలు వేసిన భూములను వెలికి తీస్తామని ప్రభుత్వ పాలకుల తీరును ఎండగడుతూ వారికి వత్తాసు పలుకుతున్న రెవెన్యూ యం త్రాంగం గుట్టురట్టు బట్టబయలు చేస్తామని వారు అధికా రులను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి బద్వేలు పట్టణ అధ్యక్షులు రమణ ప్రధాన కార్యదర్శి మునిరత్నం నాయకులు శేఖర్,విజయ్,రవి సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు

## అక్రమంగా నిర్మించిన సిమెంట్ దిమ్మెల ఫ్యాక్టరీపై క్రిమినల్ కేసు నమోదు చేస్తాం

### హామీ ఇచ్చిన ఇరిగేషన్ అధికారులు



బద్వేలు, మేజర్‌న్యూస్:వారం రోజుల్లో భాకరాపేట చెరువు ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకుంటామని అలాగే చెరువు చుట్టూ ఫినిషింగ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన ఇరిగేషన్ అధికారులు ఇరిగేషన్ అధికారులు ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోతే మార్చి 25న ఇరిగేషన్ కార్యాలయం వద్ద నిరవధిక నిరాహార దీక్షలు చేపడతాండి వైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని భాకరాపేట చెరువు ఆక్రమించిన వారి పైన వారం రోజుల లోపు చర్యలు తీసుకొని చెరువు చుట్టూ ఫినిషింగ్ ఏర్పాటు చేయకపోతే భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఇరిగేషన్ కార్యాలయం ఎదుట నిరవధిక నిరాహార దీక్షలు చేపడుతామని డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని తెలిపారు బుధవారం స్థానిక సుందరయ్య భవనం నందు డివైఎఫ్ఐ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ.... బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని భాకరా పేట చెరువు కబ్జాకు గురైందని చెరువును కాపాడాలని చెరువును ఆక్రమించిన వారిపై చట్టపరమైనటువంటి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని చెరువు చుట్టూ బౌం డరీ ఏర్పాటు చేసి ఫినిషింగ్ వేయాలని అనేక దపాలు గా రెవెన్యూ అధికారులకు ఇరిగేషన్ అధికారులకు మున్సిపా లిటీ అధికారులకు ఫిర్యాదులు చేసిన ఆందోళన కార్యక్ర మాలు చేపట్టిన ఫలితం లేదన్నారని వారు తెలిపారు ఒక పక్క చెరువు వాగులు వంకలు కబ్జాకు గురవుతుంటే వారి పైన చర్యలు చేపట్టకపోవడం వెనక ఉన్నటువంటి ఆంత ర్యం ఏమిటని వారన్నారు ఫిబ్రవరి 26వ తేదీన ఇరిగేషన్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టి నప్పుడు ఇరిగేషన్ అధికారులు మూడు రోజుల్లో దిమ్మెల ఫ్యాక్టరీ అక్రమాల న్ని తొలగించి ఫినిషింగ్ ఏర్పాటు చేస్తామని వారిపైన చట్ట రిత చర్యలు చేపడతామని హామీ ఇవ్వడం జరిగింది కానీ కబ్జాదారుల పైన ఇంతవరకు చర్యలు చేపట్టలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఒకపక్క ప్రజాసంఘాల నాయ కులు చెరువులు కాపాడాలని ఆందోళన చేస్తున్నప్పటికీ అలాగే పత్రికలలో చెరువు కబ్జా గురవుతుందని వారిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని కథనాలు వచ్చినప్పటికీ ఎందుకు ఇరిగేషన్ అధికారులు చర్యలు తీసుకోకపోవడం దారుణం అన్నారు .కాబట్టి ఇప్పటికైనా ఇరిగేషన్ అధికా రులు రెవెన్యూ అధికారులు మున్సిపల్ అధికారులు స్పం దించి భాకరాపేట చెరువును భూకాబ్జాదారుల నుండి కాపాడాలని చెరువు చుట్టూ బౌండరీ ఏర్పాటు చేసి ఫిని షింగ్ వేయాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున బద్వేలు పట్ట ణంలో చెరువులను వంకలను మోరీలను వాగులను కాపా డాలని కరపత్రాలు ముద్రించి పంపిణీ చేస్తామన్నారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ బద్వేలు రూరల్ కార్యదర్శి బాల గురయ్యా ఉపాధ్యక్షులు జి. రమణయ్య పట్టణ ఉపా ధ్యక్షులు ఆంజనేయులు ట్రెజరర్ సురేంద్ర పాల్గొన్నారు.

# పసుపుమయమైన తంబళ్లపల్లె

## జయచంద్రారెడ్డి కోసం పోటెత్తిన జనాభిమానం



ములకలచెరువు, మేజర్‌న్యూస్ : తంబళ్లపల్లె మండల కేంద్రానికి బుధవారం టీడీపీ అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డి, జనసేన ఇన్చార్జ్ సాయినాద్ ల రాకతో అశేష జన వాహిని తో పసుపు మయంగా మారింది. తంబళ్లపల్లెలో ఎన్నడూ లేని విధంగా తెలుగుదేశం, జనసేన పార్టీ ల నాయకులు, కార్యకర్తలు రెట్టింపు ఉత్సాహంతో జయచంద్రారెడ్డి కి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్, జయ చంద్రారెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి నినాదాలతో తంబళ్లపల్లె క్రాస్ రోడ్ మారుమ్రోగింది. గత ఐదేళ్లుగా తెలుగుదేశం పార్టీ ఈ స్థాయిలో ఏనాడు జనాకర్షణ కార్యక్రమం చేపట్టింది లేదు. ఈ సందర్భంగా నాయకులు అంబేద్కర్ కాలనీ, చేలూరి వండ్లపల్లి, సిద్దారెడ్డి గారి పల్లె, క్రాస్ రోడ్, తంబళ్లపల్లె పురవీధుల్లో జయచంద్రారెడ్డి, సాయినాథ్ లు ప్రజలతో ఆత్మీయంగా పలకరిస్తూ మీ బిడ్డగా మీ ముందుకు వచ్చా ఆశీర్వదించండి. ఒక్కసారి నన్ను ఆదరించి గెలిపిస్తే ప్రశాంత వాతావరణం గల తంబళ్లపల్లె తోబాటు అభివృద్ధి ఏంటో రుచి చూపిస్తానని అభ్యర్థించారు. ఇంటింటా ప్రచారంలో ప్రజలు పెద్ద ఎత్తున ఘన స్వాగతం తో పాటు ముఖ్యంగా మహిళలు కర్పూర హారతులతో స్వాగతించి మా మద్దతు మీకేనని ఖరాఖండిగా చెప్పడంతో జయచంద్రారెడ్డి వారికి అభివాదాలు తెలియజేశారు. వైకాపా పాలనలో నియోజకవర్గం సహజ వనరుల దోపిడీ, పేదల భూముల ఆక్రమణ, మైనింగ్ దోపిడీ, ఇసుక మాఫియా తో సర్వం నిలువు దోపిడీ చేశారని విమర్శించారు. రాబోయేది టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి ప్రభుత్వమేనని ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు పాలనలో తంబళ్లపల్లె నియోజకవర్గం ఆదర్శవంతంగా తీర్చిదిద్ది రైతులు, కూలీలు, విద్యార్థులు, నిరుద్యోగులు, అణగారిన వర్గాల ప్రజల సమస్యల పరిష్కారానికి శాయ శక్తుల కృషి చేస్తానని ఇందుకు అన్ని వర్గాల ప్రజలు నా గెలుపుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు రెడ్డప్ప రెడ్డి, మహిళా నాయకురాలు సిద్దమ్మ, మాజీ జెడ్పీటిసి రామచంద్ర, మల్లయ్య కొండ మాజీ చైర్మన్ గంగుల్ రెడ్డి, మాజీ సర్పంచ్ పద్మనాభరెడ్డి, కృష్ణమూర్తి నాయుడు, గాలి మల్లయ్య, కోటకొండ చిన్న రెడ్డప్ప, కొండారెడ్డి, తెలుగు యువత ఉపాధ్యక్షుడు నరసింహులు, మ్యాజికల్ శివ, పీర్ల మాబు, కోటకొండ రాజేష్, గురునాథ్ రెడ్డి, కుమ్మరపల్లి మదన, బేరి శ్రీనివాసులు, బి.ఎన్.ఆర్ రెడ్డప్ప, ఉత్తమ రెడ్డి, జనసేన నాయకులు మురళి, హరీష్, శంకర్,దేవేంద్ర పెద్ద ఎత్తున తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.తంబళ్లపల్లెలో ఎన్నారై లు జయ చంద్రారెడ్డికి ఆశీర్వాదాలు... తంబళ్లపల్లె తెలుగుదేశం పార్టీ అభ్యర్థి దాసరపల్లి జయచంద్రారెడ్డి కి తన సహచర ప్రాణ స్నేహితులు విదేశాలలో స్థిరపడిన ఎన్నారైలు బుధవారం తంబళ్లపల్లెకు చేరుకుని క్రాస్ రోడ్లో జయచంద్రారెడ్డికి విజయ సంకేతం అందించి తంబళ్లపల్లె నుండి అత్యధిక మెజారిటీతో గెలుస్తావని మనసారా ఆశీర్వదించిన సంఘటన ప్రాధాన్యత సంతరించుకుంది. జయచంద్ర రెడ్డి క్లాస్ మేట్స్ ఎన్నారై అమెరికా తానా అధ్యక్షుడు వేమన సతీష్ తన సహచరుల ఆధ్వర్యంలో ఉదయం తంబళ్లపల్లెలో జయచంద్రారెడ్డిని ఘనంగా సత్కరించి అశేష జనవాహిని మధ్య జయచంద్ర రెడ్డి గెలుపును ఎవరు ఆపలేరని రాష్ట్రం బాగుపడాలంటే చంద్రబాబు సీఎంగా తంబళ్లపల్లె అభివృద్ధి చెందాలంటే జయచంద్ర రెడ్డి గెలిచి తీరాలన్నారు. జయ చంద్రారెడ్డి ఆయన జన్మభూమి తంబళ్లపల్లె అభివృద్ధి కోసం విదేశాలలో సైతం ఎప్పుడు ఆలోచించేవాడని అలాంటి నాయకుడే మీ ముందుకు వచ్చాడని మీ నాయకుడిని గెలిపించుకొని తంబళ్లపల్లె ను అభివృద్ధి వైపు నడిపే నాయకునికి సహకరించాలన్నారు. ఈ సందర్భంగా ఎన్నారై బృందం జయచంద్రారెడ్డికి నూతన ప్రచార రథం తో పాటు ఓ స్కార్పియో వాహనం బహుమానంగా ఇచ్చి తంబళ్లపల్లెలో నీ గెలుపు అమెరికాకు వినపడాలని చమత్కరించారు. జయ చంద్రారెడ్డి వారిని ఆప్యాయంగా పలకరించి నాకోసం సుదూర ప్రాంతాల నుండి వచ్చి నా గెలుపు కోసం మీరిచ్చే సూచన నా ప్రాంత ప్రజలకు ఓ దిక్సూచి లా నిలుస్తుందన్నారు. వారికి కృతజ్ఞతలు తెలుపుతూ మీరు ఇచ్చిన ప్రోత్సాహం ఆజన్మాంతం గుర్తుంచుకుంటానని కృతజ్ఞతా భావంతో తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్నారైలు మాజీ సెంట్రల్ బ్యాంకు ఉపాధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి,జానీ,సుధాకర్ బాబాయ్, ఏ జనార్దన్, చంద్ర, వాకా విజయభాస్కర్ రెడ్డి, దువ్వూరు శ్రీనివాసులు రెడ్డి, మీజూరు మల్లికార్జునరావు, మాధవరెడ్డి, శ్రీధర్ రెడ్డి, బూసి సుబ్రహ్మణ్యం, అల్లం రమణయ్య, ఆవల ప్రసాద్, పన్నగం వంశీ రెడ్డి, సాయి, తదితరులు ఉన్నారు.

## వెలుగు సంస్థ నందు ఘనంగా ఎమ్మెల్యే తనయుడి జన్మదిన వేడుకలు



మదనపల్లె, మేజర్‌న్యూస్ : కోళ్లబైలు పంచాయతీ,అమ్మచెరువుమిట్టలోని వెలుగు సంస్థ నందు మదనపల్లె ఎమ్మెల్యే నవాజ్ బాషా కుమారుడు ఫాజిల్ అక్బారి జన్మదిన వేడుకలు చిన్నారులు మరియు వృద్ధుల మధ్య ఎంతో అట్టహాసంగా జరిగాయి.ముందుగా వెలుగు ప్రిన్సిపాల్ లీనా కుమారి బెంగ ళూరులో బీబీఏ అభ్యసిస్తున్న మదనపల్లె ఎమ్మెల్యే నవాజ్ బాషా కుమారుడు ఫాజిల్ అక్బారికి ఘన స్వాగతం పలికారు.అటు తరువాత వెలుగు సంస్థ కార్యకలాపాల గురించి వివరించారు.ఫాజిల్ అక్బారి స్నేహితులు సాద్, ఉమర్,రాక్సిప్,సల్మాన్,మాస్ తదితరులు కలసి పూలమాల వేసి శాలువాతో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.వెలుగు సెక్రెటరీ ఉదయ్ మోహన్ రెడ్డి, వెలుగు సిబ్బంది మరియు చిన్నారుల కరతాళ ధ్వనుల మధ్యన ఫాజిల్ అక్బరీ కేక్ కట్ చేయగా అందరూ తనకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.చివరగా వెలుగు సెక్రెటరీ ఉదయ్ మోహన్ రెడ్డి ఫాజిల్ అక్బారికి మొమెంటో అంద జేసి శాలువాతో సత్కరించారు.ఫాజిల్ అక్బరీ చేతుల మీదుగా చిన్నారులకు కేక్ మరియు బిస్కెట్లను పంచిపెట్టి తమ దాతృత్వాన్ని చాటారు.ఈ కార్యక్ర మంలో వెలుగు సిబ్బంది, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూమును పరిశీలించిన కలెక్టర్

ప్రొద్దుటూరు. మేజర్‌న్యూస్: స్థానిక కొర్రపాడు రోడ్డులో వైయస్ఆర్ ఇంజినీరింగ్ కాలేజ్ ఆఫ్ యోగివేమన విశ్వవిద్యాలయం యందు ఏర్పాటు చేయనున్న స్ట్రాంగ్ రూము డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసెప్షన్ సెంటరును జిల్లా కలెక్టరు విజయరామరాజు, ఎంసీసీ నోడల్ అధికారి అయిన సూర్య సాయి ప్రవీణ్ చంద్ పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమములో రిటర్నింగ్ అధికారి కౌసర్ బానుు, ట్రైనింగ్ డిప్యూటీ కలెక్టర్ సాయి ప్రత్యూష, తహశీల్దార్ విద్యాసాగర్, మునిసిపల్ కమీషనర్ రఘునాథ్ రెడ్డి, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

## డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సాయం



వేంపల్లె మేజర్ న్యూస్: వైఎస్ఆర్ సుమో స్టాండ్ ఆధ్వర్యంలో షేక్ దర్బార్ (డ్రైవర్)కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. బుధవారం దర్బార్ సతీమణి మాబుచాన్ కు రూ. 50 వేలు నగదును సుమోస్టాండ్ అధ్యక్షుడు నాగేంద్రబాబు, ఉపాధ్యక్షుడు రాజగోపాల్ రెడ్డి లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక కాలేజీ రోడ్డులో నివాస ముంటున్న దర్బార్ డ్రైవర్ వృత్తి చేసుకుంటూ జీవనం సాగించేవాడు. ఇతనికి భార్య , ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల ఆయన అనా రోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబం జీవనం గడిచేందుకు ఇబ్బంది పడు తుందన్నారు. ఆ కుటుంబానికి ఎంతో కొంత సహాయం అందజేయాలని ఉద్దేశంతో సుమోస్టాండ్ సభ్యులందరూ డబ్బులను సేకరించి ఆ కుటుంబానికి ఇచ్చేందుకు ముందుకు వచ్చారన్నారు. సుమోస్టాండ్ లో దర్బార్ ప్రవర్తన చాలా బాగుండేదని, అందరినీ మంచిగా పలకరిస్తూ ఉండేవారన్నారు. ప్రజలకు ఎక్కడా ఇబ్బందులు పెట్టకుండా తమ గమ్యాన్ని చేర్చే వారన్నారు. అయితే కొన్ని నెలలుగా అతనికి ఆరోగ్యం బాగోలేక ఇబ్బందులు పడేవారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సుమోస్టాండ్ సభ్యులు ముత్యాల అంజి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి సమక్షంలో 450 మంది వైసిపి నుండి తెలుగుదేశంపార్టీలో చేరికలు



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ మండలం గోపవరం పంచాయితీ పరిధిలోని శ్రీనివాసపురం నందు చిన్నశెట్టిపల్లె మాజీ ఎంపిటిసి మెట్టుపల్లె బాలమ్మగారి లక్ష్మిరెడ్డి ఆధ్వర్యంలో 450మంది, సాయికుటీర్ రోడ్డు శ్రీనివాసపురం నందు మార్తల జగదీశ్వర్రెడ్డి శ్రీనివాసరెడ్డి జయరామిరెడ్డి ఆధ్వర్యంలో మరో 50 కుటుంబాలకు కండువాకప్పి తెలుగుదేశంపార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరద రాజులరెడ్డి మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య నాయ కులు నంద్యాల కొండారెడ్డి మాజీ ఎంపిపి నంద్యాల రాఘవరెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, వైసిపినివీడి తెలుగుదేశంపార్టీలో చేరిన ప్రధాన నాయకులు చిన్నశెట్టిపల్లె సర్పంచ్ భర్త జనార్దన్ రెడ్డి కల్లూరు లక్ష్మీనారాయణ చిన్ననారెన్న,రఘునాధరెడ్డి కల్లూరు శ్రీరాములు చిన్నవీరన్న, సుబ్బారాయుడు మద్దిలేటి, నరసింహులు పెద్దనారసింహులు సుబ్బయ్య వనిపెంట నరసింహులు బయ్యపురెడ్డి శ్రీనివాసులరెడ్డి, ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తోటామహేశ్వరరెడ్డి తెదేపా రాజుపాలెం మండల మాజీ అధ్యక్షుడు ధనిరెడ్డి రామచంద్రారెడ్డి మాజీ సర్పంచ్ అర్కటవేముల కృష్ణారెడ్డి తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వర్లు జనసేన నాయకులు సుంకరమురళి తదితరులు పాల్గొన్నారు.

## ఫోర్ రెడ్డి సుజాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక పట్టణ పరిధిలో పోరెడ్డి సుజాత వర్ధంతి సందర్భంగా పోరెడ్డి సుజాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ విజయేశ్వరి వృద్ధాశ్రమం, శ్రీ విశ్వప్రేమ వృద్ధాశ్రమం, బొల్లవరం ఎస్సీ కాలనీ, హరిజనవాడలో బుధవారం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోరెడ్డి సుజాత భర్త పోరిడి నరసింహారెడ్డి సందీప్ రెడ్డిలు పాల్గొన్నారు.



## త్రిదండి చిన్న జీయర్ స్వామి ఆధ్వర్యంలో పూజ ఇంటర్నేషనల్ స్కూల్.. విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందిస్తాం..

ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ : స్థానిక రూరల్ పరిధిలో చౌడురు వద్ద పూజ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రముఖ ఆధ్యాత్మికవేత్త త్రిదండి చిన్న జీయర్ స్వామి కి చెందిన జియర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొనసాగునున్నట్లు చిన్న జీయర్ స్వామి తెలిపారు. స్కూలు ఆవరణలో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక ఆశయాలతో ఈ పాఠశాలను నిర్మించి కొనసాగిస్తున్న ఫాదర్ రాజారెడ్డి మరణం త మన కలచివేసిందన్నారు. ఆయన మరణించి నప్పటికీ ఆయన ఆశయాలు మరణించకూడదనే భావనతో స్కూలు నిర్వహణ బాధ్యతను చేపట్టామన్నారు. జియర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్కూలు కార్యకలాపాలు యధావిధిగా కొనసాగుతాయి అన్నారు. జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ స్కూలుకు సంబంధించి ఒక కమిటీని ఏర్పాటు చేశామని, ఈ కమిటీకి అధ్యక్షుడిగా బుశెట్టి రామ్మోహన్ రావు, ప్రధాన కార్యదర్శిగా గొర్రె శ్రీనివాసులు కమిటీ సభ్యులుగా కిరణ్మయి, జొన్నలగడ్డ రవీంద్ర, విష్ణు చిత్తన్ లు స్కూలు కార్యకలాపాలు నిర్వహిస్తారన్నారు. కమిటీ ఆధ్వర్యంలో పాఠశాలలో విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందిస్తామన్నారు. మంచి వాతావరణంలో ఫాదర్ రాజారెడ్డి ఆశయాలకు అనుగుణంగా పాఠశాలను నిర్వహిస్తామని ఆయన తెలిపారు. కమిటీ అధ్యక్షుడు బుస్సెట్టి రామ్మోహన్ రావు మాట్లాడుతూ చిన్న జీయర్ స్వామి ఆశీస్సులతో భవిష్యత్తులో ఈ పాఠశాలను ఇంకా బాగా అభివృద్ధి చేస్తామన్నారు. అలాగే పాఠశాల సిబ్బందికి అన్ని విషయాలలో అండగా ఉంటామన్నారు. స్కూలు నిర్వహణ విషయంలో ఎవరికి




ఎలాంటి సందేహాలు అవసరంలేదని,గతము కంటే మిన్నగా పాఠశాల కార్యకలాపాలు కొనసాగుతాయని ఆయన అన్నారు. ప్రధాన కార్యదర్శి గొర్రె శ్రీనివాసులు మాట్లాడుతూ రాజారెడ్డి మరణం ఒక దురదృష్టకరమైన సంఘటన అన్నారు. విద్యార్థుల సేవనే దైవ సేవగా భావించే రాజారెడ్డి మరణించడం పాఠశాలకే కాక వ్యక్తిగతంగా తమకు కూడా తీరని లోటు అన్నారు. ఇప్పటివరకు చిన్న జీయర్ స్వామి ఆశీస్సులతో నడిచిన ఈ పాఠశాల ఇకమీదట చిన్న జీయర్ స్వామి ఆధ్వర్యంలో నడుస్తుందని, విద్యార్థులకు విద్యతో పాటు మంచి నడవడికను కూడా నేర్పిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎన్నికల ముందు దూకడానికి సిద్ధంగా ఉన్న గోడ మీద పిల్లులు

పీలేరు మేజర్‌న్యూస్: ఎన్నికల ముందు పీలేరు నియోజకవర్గం అధికార పార్టీకి చెందిన కొంతమంది నాయకులు సైకిల్ ఎక్కడానికి సిద్ధంగా ఉన్నారు. 2019లో జరిగిన ఎన్నికలలో వైసీపీ విజయం సాధించడానికి మండల స్థాయి నాయకులు కృషి చేశారు. అధికారం వచ్చిన తర్వాత శాసనసభ్యుల ద్వారా డైరెక్టర్ పదవులతోపాట మరికొన్ని పదవులు తీసుకున్నారు. వీటితోపాటు కొంత మంది భూకబ్జాలు ఇసుక ,మన్ను అక్రమ రవాణా చేస్తూ కోట్లాది రూపాయలు సంపాదించుకున్నారు. ఐదు సంవత్సరాల మునుపు సైకిల్ కొనలేని వారు నేడు 1,50,000 విలువచేసే బుల్లెట్ ద్విచక్ర వాహనంలో దర్జాగా తిరుగుతున్నారు. అధికారులను బెదిరించి విచ్చలవిడిగా పంచాయతీ కార్యాలయాలలో కాంట్రాక్ట్ పనులు తీసుకొనుచున్నారు. ఈ నియోజకవర్గంలో పీలేరు, కె.వి పల్లి, కలికిరి , కలకడ గుర్రంకొండ, వాయల్పాడు మండలాలు ఉన్నాయి. ప్రతి మండలంలోని మండల స్థాయి నాయకులు పార్టీని అడ్డుపెట్టుకొని కోట్లాది రూపాయలు సంపాదించుకున్నారు. ప్రత్యేకించి పీలేరు మండలంలో సుమారు 100 కోట్లు విలువచేసే వేలాది ఎకరాలను భూములను ఆక్రమించుకొని ప్లాట్లుగా వేసి అమ్ముకున్నారు. 2019 లోనాతో ఉంటూ నా ద్వారా కోట్లాది రూపాయలు సంపాదించుకున్న కొంతమంది పార్టీ మారారని అలాంటి వారిని కూడా వదిలే ప్రసక్తి లేదని కిషోర్ కుమార్ రెడ్డి తెలిపారు. పీలేరుటిడిపి అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి గత రెండు సంవత్సరాలుగా అధికార పార్టీ చేసిన భూ అక్రమాలను బయటపెట్టి భూములను కాపాడగలిగారు. ఈ విషయాన్ని ఇటీవల జరిగిన బహిరంగ సమావేశంలో ఈ విషయంపై చంద్రబాబు నాయుడు కిషోర్ కుమార్ రెడ్డి నీ ప్రశంసించారు. గత సంవత్సర కాలంగా పీలేరు శాసనసభ్యుడు మండలాలలో ఇంటింటికి తిరిగి ప్రచారం చేస్తున్నారు . ఇందులో కొంతమంది గోడ దూకడానికి సిద్ధంగా ఉన్నవారు గడపగడప కార్యక్రమానికి హాజరు కాకుండా గోప్యంగా ఉన్నారు. వీరు టిడిపి తీర్థం తీసుకోవడానికి మధ్యవర్తుల ద్వారా మంతనాలు జరుపుతున్నట్లు తెలిసింది. ఈ సందర్భంగా ఒక దశలో కిషోర్ కుమార్ రెడ్డిని వివరణ కోరగా పార్టీ అభివృద్ధికి కృషిచేసి ఇటీవల ప్రస్తుత ప్రభుత్వం మాకార్యకర్తలపై కేసులను పెట్టారని. వారికి సముచిత స్థానం కల్పిస్తామని, అక్రమంగా భూములను దోపిడీ చేసిన వారిని మా పార్టీలో స్థానం ఉండదని. తిరిగి ఆ భూములను స్వాధీనం చేసుకుని ప్రభుత్వానికి అప్పగిస్తామని ఆయన తెలిపారు.

## కడపకు చేరుకున్న కేంద్ర బలగాలు



కడప టౌన్, మేజర్ న్యూస్: సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని త్వరలో జరగనున్న ఎన్నికల భద్రత కోసం కేంద్ర బలగాలు కడపకు చేరు కున్నాయి. బుధవారం సాయంత్రం ప్రత్యేక రైలులో కేంద్ర బలగాలు కడపకు చేరుకోవడంతో రైల్వే పోలీసులు కడప పోలీసులు వారికి స్వాగతం పలికారు. నేటి నుండి కడప జిల్లాలోని వివిధ ప్రాంతాలలో కేంద్ర బలగాలు భద్రత చర్యలు చేపడుతూ, కవాతు నిర్వహిస్తూ, ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా చర్యలు చేపట్టనున్నట్టు అధికారులు తెలియజేశారు.

## 40వ వార్డులో ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు ఎన్నికల ప్రచారం



ప్రొద్దుటూరు: మేజర్‌న్యూస్: మున్సిపల్ పరిధిలోని 40వ వార్డులో ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి, సతీమణి రాచమల్లు రమాదేవిలు కౌన్సిలర్ రావులకొల్లు, అరుణ, రావులకొల్లు నాగేంధ్రల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే దంప తులకు కౌన్సిలర్ రావులకొల్లు అరుణతో పాటు వార్డు వైకాపా నాయ కులు, కార్యకర్తలు బాణాసంచాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ జరగబోవు ఎన్నికలలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గుర్తు ఫ్యాన్కు ఓటు వేయాలని అభ్యర్ధించారు. తనను ఎమ్మెల్యేగా, ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని, ఎంపీగా వైఎస్ అవినాష్ రెడ్డిని గెలిపించాలని కోరారు. వార్డు ప్రజల అపూర్వ ఆదరణకు వైకాపా గెలుపుపై విశ్వాసం పెరిగిందని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రతి కుటుంబానికి మేలు జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్రెడ్డితో పాటు వైకాపా నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలి



పెనగలూరు, మేజర్ న్యూస్: పెనగలూరు మండలం విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలని విద్యుత్ శాఖ సి. ఈ. గురువయ్య తెలియజేశారు. బుధ వారం ఆయన పెనగలూరు సబ్ స్టేషన్ ను ఆయన ఆకస్మిక తనిఖీ చేసి నారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న విద్యుత్ సిబ్బందికి తగు సూచనలు ఇచ్చి విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా మరియు పగటి పూట స్ట్రీట్ లైట్లు ఎగలకుండా అన్ని కేటగిరీలకు సంబంధించిన విద్యుత్ బకాయిలను వసూలు చేయాలని చెప్పినారు. ఈ తనిఖీల్లో రాజంపేట విద్యుత్ శాఖ ఈఈ ఎన్. రాజశేఖర్ రెడ్డి కూడా పాల్గొన్నారు.

## ఉపాధి సిబ్బంది ఎన్నికల ప్రచారము లో పాల్గొంటే చర్యలు



రామాపురం మేజర్‌న్యూస్: మే లో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఉపాధి సిబ్బంది ఎన్నికల ప్రచారంలో పాల్గొంటే వారిపై చట్టరీత్యచర్యలు తీసుకుంటామని ఎండిఓ ప్రభాకర్ తెలిపారు. స్థానిక వెలుగు కార్యాలయంలో బుధ వారం ఉపాధి ఫీల్డ్ సిబ్బందికి సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమాలను ఉల్లంఘిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు.ఏ పార్టీకైనా సిబ్బంది ప్రచారంలో పాల్గొన వద్దని ఆయన సూచించారు. ఉపాధి కూలీలకు పనులు కల్పించి కూలీల సంఖ్య పెంచాలని నాణ్యమైన పనులు చేపట్టాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ సురేంద్ర నాథ రెడ్డి. ఈసి శ్రీకాంత్ రెడ్డి . టి ఏ లు ఫీల్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించండి ప్రభుత్వ సలహాదారులు



పోరుమామిళ్ల, మేజర్ న్యూస్: పోరుమామిళ్ల మండలం ఎస్ వెంకట రామాపురం గ్రామం మరియు ఎస్సీ కాలనీలో బుధవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున ఇంటింటి ప్రచారంలో ముఖ్యఅతిథిగా ప్రభుత్వ సలహాదారు నాగార్జున రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఇంటింటిని తిరుగుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. జరిగింది ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు ఈ కార్యక్రమంలో అమెరికన్ ఫుట్బాల్ ఇండియన్ కెప్టెన్ సందీప్ రెడ్డి, జెడ్పిటిసి ముత్యాల ప్రసాద్, మండల ఉపాధ్యక్షులు చెన్ను రాజశేఖర్ ,సర్పంచ్ బాలయ్య మాజీ సర్పంచ్ సంతయ్య , చిన్న గురయ్యా, డాక్టర్ మాబు, కృష్ణారెడ్డి, రామిరెడ్డి ,రమణారెడ్డి మరియు కార్యకర్తలు ప్రజలు పాల్గొనడం జరిగింది

# ప్రశాంత ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీ సహకరించాలి

**ఎన్నికల నియమావళి ప్రతి ఒక్కరు పాటించాలి**

**సి విజిల్ యాప్ లో వచ్చే పిర్యాదులపై తక్షణం స్పందించాలి**

**జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్**



రాయచోటి, మేజర్ న్యూస్: ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీ ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ వివిధ రాజకీయ పార్టీ నాయకులకు సూచించారు.బుధవారం కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ ఎన్నికల నిర్వహణపై వివిధ రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వ హించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే సాధారణ ఎన్నికలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతా వరణంలో ఎన్నికల నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు పూర్తి సహాయ సహ కారాలు అందించాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా ఎన్నిసి వైలేషన్స్ జరిగి నట్లయితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో ఉందని ప్రతి ఒక్కరూ ఎంసిసి నిబంధనలు తప్పక పాటించా లన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పాటించని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కుల, మత, ప్రాంతీయపరమైన విద్వేషాలు చేయడం, రెచ్చగొట్టేలా రాజకీయనేతలు ప్రవర్తించకూడదన్నారు. మసీదులు, చర్చిలు, దేవాలయాలు, ఇతర ప్రార్థన స్థలాల్లో ఎన్నికల ప్రచారం చేయకూడదన్నారు. అనుమతి లేకుండా బ్యానర్లు కట్టడం,లౌడ్ స్పీకర్లు ఏర్పాటు చేయడం, డబ్బులు పంపిణీ చేయడం, గోడలపై నినాదాలు రాయడం, పోస్టర్లు అతికించ కూడదన్నారు. ఎన్నికల నిర్వహణ అధికారులు సి విజిల్ ద్వారా అందే ఫిర్యాదులపై తక్షణం స్పందించి సకాలంలో సమస్యలు పరిష్కరించాలన్నారు. ఎన్నికల సంఘం రూపొందించిన సి - విజిల్, నో యువర్ కాండిడేట్, ఓటర్ హెల్ప్ లైన్, వంటి యాప్ లను గూగుల్ ప్లే స్టోర్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవచ్చని, వాటి ద్వారా చాలా సమాచారాన్ని పొందవచ్చునన్నారు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి పోలింగ్ సిబ్బందికి పోలింగ్ మెటీరియల్ అందించడంలో ఎలాంటి లోటుపాట్లు ఎదురుకాకుండా తగు ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతిరోజు వార్తా పత్రికలలో వచ్చే అడ్వర్స్ న్యూస్ పై అధికారులు వెంటనే స్పందించాలన్నారు. జిల్లాలోని అన్ని మండలాల ఎంపీడీవోలు ఎం సి సి వై లైసెన్స్ జరగకుండా ఎప్పుడు పర్యవేక్షణ చేస్తూ ఉండాలన్నారు. రిటర్నింగ్ అధికారులు పోలీస్ చెక్ పోస్ట్ లను తరచూ విజిట్ చేస్తూ ఉండాలని ప్రతి చెక్ పోస్ట్ నందు వీడియోగ్రఫీ చేయించాలన్నారు. ఓటర్ జాబితాకు సంబంధించి వచ్చిన అన్ని ఫార్మ్స్ పెండింగ్ లేకుండా త్వరితగతిన పరిష్కరించాలన్నారు. నామినేషన్లు స్వీకరణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నామినేషన్ జరిగే సమయంలో వీడియో గ్రఫీ, ఫోటో గ్రాఫీ తప్పక చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఏ ఎస్ పి డాక్టర్ రాజ్ కమల్, డిఆర్ఓ సత్యనారాయణ, రాయచోటి, మదనపల్లి, రాజంపేట ఆర్డిఓలు రంగస్వామి, హరిప్రసాద్, మోహన్ రావు, ఆర్వోలు, నోడల్, అధికారులు రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వారపు సంత వేలం పాట17,లక్షల 55వేలు

## పశువుల సంత 7 లక్షలు డి ఎల్ పి ఓ పార్వతమ్మ



సుందుపల్లె, మేజర్‌న్యూస్: సుందుపల్లె మండలం కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో డివిజనల్ పంచాయతీ అధికారి పార్వతమ్మ ఆధ్వర్యంలో ఈవోపీఆర్డి సురేష్ బాబు పంచాయతీ కార్యదర్శులు రెవెన్యూ అధికారులతో కలిసి వారపు సంతలకు వేలంపాట నిర్వహించారు.ఇందులో భాగంగా వారపు కూరగాయల సంత వేలం పాటను ఏటిగడ్డరాచపల్లికు చెందిన గంగరాజు 17,లక్షల55 వేలు రూపాయలకు పడుకోగా పశువుల సంత వేలంపాటను పెద్ద బలిజిపల్లెకు చెందిన రెడ్డిచర్ల వెంకటరమణ 7లక్షలు రూపాయలకు పాట పాడుకుని సొంతం చేసుకున్నారు. వేలంపాటలో పంచాయతీకి 24లక్షల 55 వేల రూపాయలు ఆదాయం.వేలం పాట అనంతరం, పంచాయతీ చట్ట ప్రకారం తీర్మానం చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేష్, బాబు, విఆర్ఓ రవిశంకర్, పంచాయతీ సిబ్బంది ఓబులేసు,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ (రెబల్ )సర్పంచి టీడీపీలో చేరిక



వీరాపునాయునిపల్లె మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తలపనూరు వైస్సార్సీపీ (ఇండిపెండెంట్) సర్పంచి గంగిరెడ్డి గారి శివ మారుతి రెడ్డి, పాల మూరి బాలగంగిరెడ్డి, సి రామాంజనేయరెడ్డి, జి. జయరామిరెడ్డి, వెంకటేశ్వర్ల రెడ్డి, గణేష్ కుమార్ రెడ్డి తన అనుచర వర్గంతో దాదాపు 30 కుటుంబాలు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి,కమలాపురం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పుత్తా చైతన్య రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు.

# జోరుగా మద్యం... అధికారుల చోద్యం...

**ఉదయం 5 గంటల నుండే జోరుగా మద్యం విక్రయాలు**

**ఎన్నికల కోడ్ అమలులో ఉన్న దర్జాగా ఉల్లంఘన**



రాజంపేట మేజర్‌న్యూస్ :ఎన్నికల కోడ్ అమలులో ఉన్న యదేచ్ఛగా బార్ అండ్ రెస్టారెంట్ లు తెరిచి వ్యాపారం కొనసాగిస్తున్నారు .ఇది ఎక్కడో కాదు పార్లమెంట్ నియోజకవర్గ మైన రాజంపేట పట్టణంలోని బైపాస్ రోడ్ లో ఉన్న బార్ రెస్టారెంట్, మరియు పాత బస్టాండ్ లోని బార్ అండ్ రెస్టారెంట్. టీ తాగాల్సిన సమయంలో కూలి నాలి చేసుకుని జీవించే వారు మద్యం తాగి, పనులకు వెళ్లకుండా వారి కుటుంబాలను రోడ్ల పాలు చేసు కుంటున్నారు .ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నిబంధనలు పాటించ కుండా బార్ యజ మానులు తమ వ్యాపారాన్ని మూడు పూవులు ఆరు కాయలుగా సాగిస్తున్నారు. రెండవ కువైట్ గా పిలవబడే రాజంపేట పట్టణంలో ఉదయం 6 గంటల నుండే మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. కడప తిరుపతి బైపాస్ రోడ్డులో హెచ్ పి పెట్రోల్ బంకు సమీపంలో ఉన్నటువంటి బార్ అండ్ రెస్టారెంట్ మరియు పాత బస్టాండ్ సమీపంలోని బార్ అండ్ రెస్టారెంట్ అని చెప్పడంలో సందేహం లేదు. ఉదయం 5 గంటల నుండి మద్యం విక్రయాలను కొనసాగిస్తున్నారు. చర్యలు చేపట్టవలసిన అబ్కారీ శాఖ చూసి చూడనట్లు వ్యవహరిస్తుందని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని బార్ అండ్ రెస్టారెంట్లలో సమయపాలన పాటించే విధంగా చూడాలని ప్రజలు కోరుతున్నారు. అధికారులకు తెలిసిన చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజల సొమ్ము కొంతైనా కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్థానిక ప్రజలు కోరుతున్నారు

# రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు

మదనపల్లె క్రైమ్ మేజర్‌న్యూస్ : మదన పల్లి, ములకలచెరువు మండలాలలో బుధవారం వేరువేరుగా జరిగిన రెండు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసుల కథనం మేరకు.. మదనపల్లి పట్టణానికి చెందిన వరుణ్ కుమార్, సుమంత్, అరుణ్ ముగ్గురు కలసి పుంగునూరు రోడ్డుకు సంత పనిమీద బైకులో వెళ్లారు. తిరిగి స్వగ్రామానికి వస్తుండగా మార్గమధ్యంలోని బసిన కొండ కణములో గంగమ్మ గుడి వద్ద బైక్ లో వస్తున్న బుద్ధుడు వెంకటరమణ 63 ను ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో వెంకటరమణ, వరుణ్ కుమార్ తీవ్రంగా గాయపడడంతో వారిని చికిత్స కోసం స్థానిక జిల్లా ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం వారిని మెరుగైన వైద్యం కోసం డాక్టర్లు తిరుపతికి రెఫర్ చేయడంతో రుయాకు వెళ్లారు. మరొకటన







మొలకలచెరువు మండలం బొంతలపల్లి వద్ద జరిగింది. ములకలచెరువు వడ్డిపల్లికి చెందిన ఆశా వర్కర్ రమణమ్మ (35) బొంతలపల్లి ఆరోగ్య కేంద్రం వద్దకు వెళ్లి ఇంటికి వస్తుండగా బైకు అదుపు తప్పి పడి తీవ్రంగా గాయపడింది. బాధితులని జిల్లా ఆస్పత్రికి తరలించి వైద్యం అందించారు. కేసు దర్యాప్తులో ఉందని పోలీసులు తెలిపారు..

# మద్యం విక్రయిస్తున్న ఇద్దరు అరెస్ట్



మదనపల్లె క్రైమ్ మేజర్‌న్యూస్ :కర్ణాటక మద్యం విక్రయిస్తున్న ఒకరు, ఏపీ మద్యం అమ్ముతున్న మరొకరిని మదనపల్లి ఎస్ఈబి పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల అరెస్టుకు సంబంధించిన సెబ్ సీఐ రమేష్ రెడ్డి కథనం మేరకు వివరాలు.. మదనపల్లి చంద్ర కాలనీకి చెందిన శంకర్ నాయక్ 37, కర్ణాటక రాష్ట్రం నుంచి 68 కర్ణాటక మద్యం ప్యాకెట్లు తీసుకువచ్చి స్థానికులకు విక్రయిస్తుండగా అందిన సమాచారం మేరకు వెళ్లి రూ. 1,890 విలువైన మద్యం సీజ్ చేసి అరెస్టు చేసినట్లు.. అలాగే పట్టణంలోని నీరు గట్టు వారి పల్లి రామిరెడ్డి లేఔట్ లోని సిమెంట్ రోడ్డులో కాపురం ఉంటున్న జయప్ప (57) అక్కడే ఉన్న వైసీపీ నాయకుని బారులో 560 విలువ చేసే మద్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచి దానికొరకు విక్రయిస్తుండగా అరెస్టు చేసామని తెలిపారు.

# అన్నమాచార్య ఫార్మసీ విద్యార్థుల ర్యాలీ

## మద్యపానం వలన క్యాన్సర్ వచ్చే అవకాశం

### పొగ త్రాగితే ప్రాణాలు పోతాయి




రాజంపేట మేజర్ న్యూస్ : రాజంపేట మండలం బోయినపల్లి లో గల అన్నమాచార్య ఫార్మసీ కళాశాల ఎన్ఎస్ఎస్ బృందం వారు బుధవారం ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేసి కళాశాల నుంచి బోయినపల్లి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలు మాధవక ద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని అన్నమాచార్య ఫార్మసీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ బృందం తెలియజేశారు. మాదకద్రవ్యాలు, మద్యపానం, ధూమపానం వలన కలి కలిగే దుష్ప్రభావాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల కార్యనిర్వహణ అధికారి వై.ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ మద్యం సేవించడం వలన కాలేయం, గుండె ఇతర ముఖ్యమైన అవయవాలు దెబ్బతింటాయని, కాలేయ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. అంతేకాకుండా మద్యపానం మెదడును ప్రభావితం చేస్తుందని, కుటుంబంలోనూ మానవ సంబంధాలను దెబ్బతీస్తాయని, ధూమపానం వలన శాసకోశ వ్యాధులు, నిమోనియా, గుండె సంబంధిత వ్యాధులు వస్తాయని అన్నారు. ధూమపానం చేసేవారే కాకుండా ఆ పొగను పీల్చే పక్క వారు కూడా ఊపిరితిత్తులు, గొంతు క్యాన్సర్ వ్యాధి బారిన పడే ప్రమాదం ఉందని, ఈ వ్యాధులు అరికట్టడానికి ప్రతి ఒక్కరు చైతన్యవంతులు కావాలని సూచించారు. కళాశాల కార్యదర్శి చొప్పా గంగిరెడ్డి, కోశాధికారి అభిషేక్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎల్లారెడ్డి, చైర్మన్ సి.రామచంద్రారెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ డి.స్వర్ణలత మాట్లాడుతూ ఎన్ ఎస్ ఎస్ వారి ఈ ప్రత్యేక క్యాంపు ద్వారా అన్నమాచార్య కళాశాల సమాజానికి ఎన్నో సేవలు అందిస్తోందని తెలియజేశారు.

# వృద్ధుడిని ఢీకొట్టిన ద్విచక్ర వాహనం

## -మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే డా" సుధ,



పోరుమామిళ్ల మేజర్‌న్యూస్: పోరుమా మిళ్ల మండలం బొప్పా పురం గ్రామం దగ్గర మూర్తి రెడ్డి 58 సంవత్సరాలు మంగళవారం రాత్రి రోడ్డు పక్కన నిలబడి ఉండగా, మద్యం మత్తులో ద్విచక్ర వాహనం పైన వెళ్తున్న యువకులు ఆ వృద్ధుడిని ఢీకొట్టడంతో గాయాలయ్యాయి. అదే సమయంలో పోరుమామిళ్లలో ప్రచారం ముగించుకొని బద్వేల్ వెళ్తున్న బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా యాక్సిడెంట్ చూసి వెంటనే కారు ఆపి 108కు ఫోన్ చేసి పెద్దాయనను పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది.ప్రథమ చికిత్స అనంతరం మూర్తి రెడ్డికి కాలు విరగడంతో మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్ కు తరలించారు. ప్రమాదానికి గురైన మూర్తిరెడ్డి కుమారుడు ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి దగ్గర గన్ మ్యాన్ గా పని చేస్తున్నాడు.

# అన్నదాన కార్యక్రమాన్ని

# ప్రారంభించిన సుగవాసి ప్రసాద్ బాబు



రాయచోటి టౌన్, మేజర్‌న్యూస్: బుదవారం రోజు రాయచోటి పట్టణం కొత్తపేట రామాపురం రోడ్డు డైట్ హాస్టల్ నందు శ్రీఅనంతపురం గంగమ్మ తల్లి తిరుణాల సందర్భంగా ఆలయ ధర్మకర్త బండారు చిన్నరెడ్డయ్య మరియు కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు విచ్చేసిన టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి, టీటీడీ పాలక మండలి సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు ఆలయ కమిటీ సభ్యులు డప్పు వాయిద్యాలతో బాణా సంచాలతో గజమాల వేసి స్వాగతం పలికి అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపించి తీర్థ ప్రసాదాలు అందజేశారు తర్వాత అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈకార్య క్రమంలో సుగవాసి బాలాజి,అనూన ,మన్నేరు రామాంజనేయులు, బడిశెట్టి రవి, ముని, మనోహర్ వాక వాసు,కోటి,బాలాజి,తదితరులు పాల్గొన్నారు.

# రెండు నెలల జీతం ఇవ్వని వారికే వినతిపత్రం

## అప్పులు, ఆకలితో మునిసిపల్ సిబ్బంది

### ప్రభుత్వం కనికరించిన పట్టించుకోని కమిషనర్

### పెండింగ్ వేతనాలు చెల్లించడంలో కమిషనర్ జాప్యం



రాజంపేట మేజర్ న్యూస్ : తమకు రావలసిన రెండు నెలల జీతం ఇవ్వాలని కోరుతూ రాజంపేట మున్సిపల్ కమిషనర్ కు కార్మికులు బుధవారం వినతి పత్రం అందజేశారు. వివరాల్లోకి వెళితే మున్సిపల్ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన 16 రోజుల సమ్మె ఫలితంగా ప్రభుత్వంతో జరిపిన చర్చలలో మున్సిపల్ కార్మికులకు అనుకూలంగా ప్రభుత్వం అంగీకరించి జీవో జారీ చేసినప్పటికీ రాజంపేట కమిషనర్ సాంకేతిక సమస్యల పేరుతో వేతనాలు మున్సిపల్ కార్మికులకు రెండు నెలల పెండింగ్ వేతనాలు సమ్మె హామీలు అమలు చేయడంలో కమిషనర్ జాప్యం విడనాడాలని సిఐటియు జిల్లా గౌరవ అధ్యక్షులు ఏ.రామానుజులు, జిల్లా అధ్యక్షులు సి.హెచ్ చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు రవికుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ రాంబాబుకు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన 16 రోజుల సమ్మె ఫలితంగా ప్రభుత్వంతో జరిపిన చర్చలలో మున్సిపల్ కార్మికులకు అనుకూలంగా ప్రభుత్వం అంగీకరించి జీవోలు జారీ చేసినప్పటికీ రాజంపేట కమిషనర్ సాంకేతిక సమస్యల పేరుతో రెండు నెలల వేతనాలు, సమ్మె కాలపు వేతనం, సంక్రాంతి కానుక వెయ్యి రూపాయలు, డ్రైవర్లకు రూ 24,500 చెల్లించకుండా మూడు నెలలుగా కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన చెందారు. కార్మికుల శ్రమను, వారి పోరాటాలను తక్కువ చేస్తే గుణపాఠం తప్పదని హెచ్చరించారు. అన్నమయ్య జిల్లాలో మదనపల్లి, రాయచోటిలో వేతనాలు మంజూరు చేశారని రాజంపేట కమిషనర్ నిర్లక్ష్య వైఖరి, శానిటేషన్ అధికారుల నిర్లక్ష్యం వల్ల జీతాలు పెండింగ్లో ఉన్నాయని, వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని, ఈనెల 25వ తేదీ లోపు జీతాలు పడకుంటే 26వ తేదీ నుండి సమ్మె చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు ప్రసాద్, మంగమ్మ, లక్ష్మణ్, కిరణ్, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిలో రోడ్డు ప్రమాదం

## వ్యక్తికి తీవ్ర గాయాలు



ఖాజీపేట మేజర్‌న్యూస్: ఖాజీపేట మండలం కడప - కర్నూల్ జాతీయ రహదారిపై బుధవారం సాయంత్రం రావుల పల్లి చెరువు వద్ద టీవీ ఎస్ ఎక్సెల్ లో రావులపల్లె కు చెందిన స్వామి దాసు (50) రోడ్డు క్రాస్ చేస్తున్న సమయంలో ఖాజీపేట నుంచి వస్తున్న వ్యాన్ ఢీకొనడంతో స్వామి దాస్ కు తీవ్ర గాయాలు కావడంతోపాటు కాలు విరిగింది . ప్రమాద సమాచారం అందుకున్న 108 సిబ్బంది అంబులెన్స్ లో కడప రిమ్స్ కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారన జరుపుతున్నట్లు తెలిపారు.

# బిజెపితో ప్రత్యక్ష, పరోక్ష పొత్తు దురదృష్టకరం

## - డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె మేజర్‌న్యూస్: రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిన బిజెపితో ప్రాంతీయ పార్టీలైన టిడిపి, జనసేన, వైకాపాలు ప్రత్యక్ష, పరోక్ష పొత్తు పెట్టుకోవడం దురదృష్టకరమని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ధ్వజమెత్తారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రానికి సంజీవిని లాంటి ప్రత్యేకహోదాను ప్రధాని మోడీ అమలు చేయలేదన్నారు. ప్రత్యేక హెూదా అమలై ఉండినట్లేతే రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెంది ఉండేదన్నారు. పోలవరం, కడప స్టీల్ ప్లాంట్, దుగ్గరాజపట్నం ఓడరేవు, రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ, విశాఖమెట్రో, రైల్వేజోన్, పారిశ్రామిక కారిడర్, పెట్రో కెమికల్ కాంప్లెక్స్ తదితర అంశాలను బిజెపి తిలోదకాలిచ్చిందని విమర్శించారు. అలాంటి బిజెపితో ప్రాంతీయ పార్టీలు ప్రాకులాడడం గర్హనీయమన్నారు. బిజెపి చేతిలో కీలుబొమ్మలుగా, బానిసలుగా తయారు కావడం శోచనీయమన్నారు. వైకాపా, టీడీపీ, జనసేనలకు ఓటు వేస్తే బిజెపికి వేసినట్లేనని తులసిరెడ్డి వ్యాఖ్యానించారు. రానున్న ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి, కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు.